ఆంధ్రజ్యోతి


అలంకరణలో అమ్మవారి ఉత్సవమూర్తి



అమ్మవారి శరణు ఘోషతో భద్రకాళి ఆలయ పరిసరాలు మార్మోగాయి. ప్రత్యేక పూజలు.. అభిషేకాలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. వరంగల్ భద్రకాళి అమ్మవారి శాకంబరీ ఉత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆషాఢ మాసం తొలి రోజు పాడ్యమి సందర్భంగా నవరాత్రి ఉత్సవాలు అట్టహాసంగా షురూ అయ్యాయి. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ప్రధానార్చకుడు భద్రకాళి శేషు ఉత్సవాల ప్రారంభాన్ని ప్రత్యేక పూజలతో ప్రారంభించారు. అమ్మవారికి సహస్ర వేయి కలశాలతో జలాభిషేకం నిర్వహించారు. అలాగే సుగంధ ద్రవ్యాలు, పంచామృతాలు, పసుపు, కుంకుమ, గంధం, చందనం, పండ్ల రసాలతో అమ్మవారికి కన్నుల పండువగా అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి అలంకరణ, అర్చన నిర్వహించారు. తొలిరోజు కామేశ్వరి మాతగా అమ్మవారి భక్తులకు దర్శనమిచ్చారు.

- వరంగల్ కల్చరల్

తొలిరోజు కామేశ్వరి అలంకరణలో అమ్మవారు



అభిషేక భద్రకాళి

కన్నులపండువగా శాకంబరీ ఉత్సవాలు ప్రారంభం

తొలిరోజు కామేశ్వరిగా అమ్మవారి దర్శనం


సమావేశంలో మాట్లాడుతున్న టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు

రుణాలు రికవరీ చేయండి

- డిపాజిట్లపై విస్తృత ప్రచారం జరగాలి
- టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు

హనుమకొండ సిటీ, జూలై 6: పెండింగ్‌లో ఉన్న రుణాలను త్వరగా రికవరీ చేయాలని టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు డీసీసీ బ్యాంకు మేనేజర్లను ఆదేశించారు. సహకార దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం హనుమకొండలోని డీసీసీ బ్యాంకు ప్రధాన కార్యాలయంలో బ్యాంక్ మేనేజర్లతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రవీందర్‌రావు మాట్లాడుతూ.. కర్షక మిత్ర, ఎల్‌టీ, డెయిరీ, మార్టిగేజ్ తదితర రుణాలను రికవరీ చేయాలన్నారు. రికవరీకాని రుణాల విషయంలో చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రుణాలు పొందేవారి చేత రూ.2లక్షల పీఎంజేజేపై, పీయంఎస్‌బీవై చేయించాలన్నారు. బ్యాంకు డిపాజిట్ల పెరుగుదలపై దృష్టి పెట్టాలని ఈ మేరకు బ్యాంకు కల్పిస్తున్న వడ్డీలు ఇతర ప్రయోజనాలపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ సమావేశంలో బ్యాంకు సీఈవో వజీర్ సుల్తాన్, జీఎం ఉషశ్రీ, డీజీఎం అశోక్, ఏజీఎం మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.


వైద్యులతో మాట్లాడుతున్న అజయ్‌కుమార్

వైద్య సేవలు అందుతున్నాయా..

వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్ ఆరా

నర్సంపేట, జూలై 6: నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రిని శనివారం వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్ అకస్మికంగా సందర్శించారు. ఆస్పత్రిలోని వార్డులను డాక్టర్లతో కలిపి పరిశీలించారు. ఈ సందర్భంగా రోగులతో ఆయన మాట్లాడి అందుతున్న వైద్య సేవలు, ప్రతీ రోజు భోజనం పెడుతున్నారా, భోజనంలో గుడ్డు అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. భోజనం, గుడ్డు, అరటి పండ్లు ఇస్తున్నారని ఆయనకు రోగులు తెలిపారు. ఆస్పత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం వైద్యులతో ఆయన మాట్లాడారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య విధాన పరిషత్ జిల్లా ఆస్పత్రుల కో-ఆర్డినేటర్ డాక్టర్ గోపాల్, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మనోజ్‌లాల్ పాల్గొన్నారు.

ప్రాణాన్ని బలిగొన్న భూవివాదం

- అన్నదమ్ముల మధ్య భూ పంచాయితీ
- మనస్తాపంతో అన్న ఆత్మహత్య
- తమ్ముడి ఇంటి వద్ద మృతదేహంతో బంధువుల ధర్నా


మహేందర్‌రెడ్డి(ఫైల్)

వరంగల్ క్రైం, జులై 6: అన్నదమ్ముల మధ్య నెలకొన్న భూ వివాదంలో అన్న బండ మహేందర్‌రెడ్డి (54) ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలోని అనంతసాగర్‌లో చోటుచేసుకుంది. పోలీసులు, మృతుడి కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. అనంతసాగర్‌కు చెందిన బండ మహేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డిలు అన్నదమ్ములు కాగా, మహేందర్‌రెడ్డికి చెందిన మూడెకరాల స్థలాన్ని ప్రభాకర్‌రెడ్డి సాదా బైనామా పేపర్ సృష్టించి తన భార్య జ్యోతి, కుమారుడు సాయినాథ్‌రెడ్డి పేరిట రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న మహేందర్‌రెడ్డి.. తన స్థలం తిరిగి ఇవ్వాలని తమ్ముడు ప్రభాకర్‌రెడ్డి చుట్టూ తిరిగాడు. ఆరేళ్లు గడిచినా ఇవ్వకపోవడంతో విసిగిపోయి గ్రామంలోని పెద్ద మనుషులను ఆశ్రయించాడు. పెద్ద మనుషుల నుంచి న్యాయం జరుగకపోవడంతో నిస్సహాయ స్థితిలో మూడు రోజుల కిందట మహేందర్‌రెడ్డి పురుగుల మందు తాగాడు. చికిత్స పొందుతూ మహేందర్‌రెడ్డి శుక్రవారం రాత్రి మృతి చెందాడు.

దీంతో మహేందర్‌రెడ్డి మృతదేహాన్ని కుటుంబ సభ్యులు శనివారం గ్రామంలోని ప్రభాకర్‌రెడ్డి ఇంటి ఎదుట ఉంచి ధర్నాకు దిగారు. తమ స్థలం తిరిగి ఇచ్చే వరకు కదిలేది లేదని ధర్నాను కొనసాగించారు. విషయం తెలుసుకున్న ప్రభాకర్‌రెడ్డి.. ఇంటికి తాళం వేసి వెళ్లాడు. కాగా, తన భర్త మృతికి కారకులైన బండ ప్రభాకర్‌రెడ్డి, సాయినాథ్‌రెడ్డి, జ్యోతితో పాటు పెద్ద మనుషులు బండ రత్నాకర్‌రెడ్డి, రామంచ సాయిలుపై చర్య తీసుకుని న్యాయం చేయాలని బండ పద్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పంచాయితీ చేసిన పెద్ద మనుషులు సైతం డబ్బులు డిమాండ్ చేస్తూ పంచాయితీని పొడగిస్తూ ఇబ్బంది పెట్టారని పద్మ ఫిర్యాదులో పేర్కొంది. మృతుడి భార్య పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఐదుగురిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు సీఐ సురేష్ తెలిపారు.



నెలకే.. నియామకమా?!

- అసంబద్ధంగా అతిథి అధ్యాపకుల క్రమబద్ధీకరణ
- నెల రోజుల వరకే నియామకంపై అనిశ్చితి
- ఆ తర్వాత పరిస్థితి ఏమిటని ఆవేదన
- నియామకాల్లో స్పష్టత లేక అయోమయం
- 370 జీవోతో ఇప్పటికే తీవ్రంగా అన్యాయం
- 'విత్ ఇన్ ది డిస్ట్రిక్ట్' ఆంక్షతో గల్లంతైన ఉద్యోగాలు
- నష్టపోతున్న విద్యార్థులు.. గాడితప్పుతున్న ఇంటర్ విద్య

హనుమకొండ, జూలై 6 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అతిథి అధ్యాపకుల (గెస్ట్ లెక్చరర్స్) పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. సాధారణంగా కాంట్రాక్టు, గెస్ట్ లెక్చరర్లను ఒక విద్యాసంవత్సరం మొత్తానికి దృష్టిలో పెట్టుకొని నియమిస్తారు. ఆదేంటోగానీ.. గెస్ట్ లెక్చరర్ల నియామకం విషయంలో ప్రభుత్వం విచిత్రమైన పద్ధతిని అనుసరించింది. కేవలం ఒక నెల రోజుల వరకే రెన్యూవల్ చేసింది. ఇదేమిటంటే ఇంటర్ బోర్డు అధికారుల వద్ద సమాధానం లేదు. నెల రోజుల తర్వాత అయినా వీరి కాలపరిమితిని పొడిగిస్తారా..? అంటే కూడా స్పష్టతా లేదు. నెల రోజులు గడిచిన తర్వాత తాము కొనసాగుతామా? లేదా? అన్న ఆందోళనలో గెస్ట్ లెక్చరర్లు ఉన్నారు. వీరు ప్రస్తుతం త్రిశంకు స్వర్గంలో కొట్టుమిట్టాడుతున్నారు.

పదేళ్లుగా..

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఏళ్లుగా నియామకాలు లేకపోవడం వల్ల అధ్యాపకుల కొరత తీవ్రంగా ఏర్పడగా, ఈ సమస్యను అధిగమించేందుకు గెస్ట్ లెక్చరర్లను తీసుకున్నారు. విద్యార్థులకు సకాలంలో సిలబస్‌ను పూర్తి చేయడంలో, ఉత్తీర్ణతా శాతాన్ని పెంచడంలో, అలాగే విద్యార్థుల ప్రవేశాలను పెంచడంలో పదేళ్లుగా వీరు కీలక భూమిక పోషిస్తున్నారు. అయితే ప్రతీ విద్యా సంవత్సరం వీరు రెన్యూవల్ కావలసి ఉంటుంది. విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి వారిని విధుల్లోకి తీసుకుంటే సకాలంలో సిలబస్ పూర్తికావడంతో పాటు కొత్తగా కళాశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉంది. కానీ ప్రభుత్వం ఆ పని చేయలేదు. తమను విధుల్లోకి తిరిగి తీసుకోవాలని అతిథి అధ్యాపకులు పెద్ద ఎత్తున ఆందోళన చేయడంతో దిగి వచ్చిన ప్రభుత్వం.. ఈనెల 31వ తేదీ వరకు మాత్రమే కొనసాగిస్తూ నెల రోజుల కాలపరిమితితో నియమకాలు చేసింది. ఈ మేరకు గత నెల 27న ఉత్తర్వులను జారీ చేసింది. ఈ నిర్ణయం అధ్యాపకులను దిగ్భ్రాంతికి లోను చేసింది.

రెగ్యులర్ దెబ్బ

ఈనెల 5వ తేదీ నుంచి జరుగనున్న రెగ్యులర్ అధ్యాపకుల బదిలీలతో గెస్ట్ లెక్చరర్లు మరో సారి నష్టపోయే పరిస్థితి ఏర్పడనున్నది. ఈ విద్యా సంవత్సరం గెస్ట్ లెక్చరర్లను నెల రోజుల వరకే తీసుకోవడానికి కారణం త్వరలో జరగనున్న లెక్చరర్, జూనియర్ లెక్చరర్ల భర్తీ అయి ఉండొచ్చని భావిస్తున్నారు. కిందటేడు 1,392 లెక్చరర్లు, జూనియర్ లెక్చర్ల పోస్టులకు జరిగిన పరీక్షల దృష్ట్యా త్వరలో చేపట్టనున్న ఈ పోస్టుల భర్తీ దృష్ట్యా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకొని ఉండొచ్చని భావిస్తున్నారు. రెగ్యులర్ లెక్చరర్ల బదిలీలు జరిగితే వారంతా గెస్ట్ లెక్చరర్ల స్థానంలోకి వచ్చే అవకాశం ఉంది. దీంతో వీరి ఖాళీలు గల్లంతవుతాయి. ఒక వేళ ఈ విద్యాసంవత్సరం వీరి పునర్నియామకం జరిగిన పక్షంలో వేరే వేరే చోటికి వెళ్లాల్సి వస్తుంది.

370 జీవోతో అన్యాయం

గెస్ట్ లెక్చరర్లకు 370 జీవో గొడ్డలిపెట్టుగా మారింది. ఉద్యోగుల బదిలీలకు సంబంధించిన ఈ జీవో వల్ల వీరికి ఎక్కువ నష్టం జరిగింది. వాస్తవంగా గెస్ట్ లెక్చరర్ మల్టీజోనల్ పోస్టుగా పరిగణించాలి. కనీసం జోనల్ పోస్టుగానైనా గుర్తించాల్సి ఉంది. కానీ గత విద్యా సంవత్సరం ఈ పోస్టును జిల్లా పరిధి (విత్ ఇన్ ది డిస్ట్రిక్ట్)కే పరిమితం చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో రెగ్యులర్ అధ్యాపకులు గెస్ట్ లెక్చరర్ల స్థానంలో బదిలీపై రావడంతో వారు వైదొలగాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనితో చాలామంది అతిథి అధ్యాపకులు ఉద్యోగాలు పోయి నష్టపోవలసి వచ్చింది. ఇలాంటి వారిని కూడా కనీసం ఈ విద్యా సంవత్సరంలో తిరిగి తీసుకోలేదు. దీంతో పాటు ఒకేషనల్ కోర్సుల్లో సెకండ్ పోస్టుల్లో కూడా నియమకాలు చేయలేదు. అయితే జోన్ 1లో మాత్రం ఒకేషనల్ కోర్సుల్లో సెకండ్ పోస్టుల్లో నియామకాలు జరిపిన ప్రభుత్వం.. జోన్ 2లో మాత్రం జరపలేదు. అలా గత విద్యా సంవత్సరంలో గెస్ట్ లెక్చరర్లలో చాలా మంది కొనసాగింపు లేక రోడ్డున పడ్డారు. ఈ విద్యా సంవత్సరంలో కూడా ఇదే పరిస్థితి పునరావృతమయ్యేట్లు కనిపిస్తోంది.

వృత్తికోర్సులకు అధ్యాపకుల కొరత

జూనియర్ కాలేజీల్లో వృత్తి శిక్షణా కోర్సుల్లో విద్యాబోధనకు ఇద్దరేసి లెక్చరర్లు ఉండాలి. మొదటి సంవత్సరానికి ఒకరు, రెండో సంవత్సరానికి మరొకరు ఇన్‌చార్జిగా ఉండాలి. ఒకేషనల్ కోర్సుల్లో ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో మూడు థియరీ, మూడు ప్రాక్టికల్స్‌తో పాటు ఇంగ్లీష్, జనరల్ సైన్స్ ఉంటాయి. కిందటేడు అన్ని కాలేజీల్లో ఒక్క గెస్ట్ లెక్చరర్‌తోనే సరిపెట్టారు. రెండో గెస్ట్ లెక్చరర్ పునర్నియమకానికి అవకాశం లేకుండా పోయింది. దీంతో విద్యార్థులకు బోధన సరిగా జరగక చాలా మంది ఫెయిల్ అయ్యారు. ఈ యేడు ఇప్పటివరకు ఆ ఒక్కరిని కూడా తీసుకోలేదు. దీంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఒకేషనల్ కోర్సులున్న జూనియర్ కాలేజీలకు లెక్చరర్లు లేకపోవడంవల్ల వారు తీవ్రంగా నష్టపోతున్నారు. కనీసం గెస్ట్ లెక్చరర్లనన్నా కొనసాగించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు. ఉమ్మడి జిల్లాలో ఒకేషనల్ కోర్సులు నడుస్తున్న జూనియర్ కాలేజీలు పదిహేనుకు పైగా ఉన్నాయి. ఇందులో 20కిపైగా వృత్తి కోర్సులను బోధిస్తారు.

రాష్ట్ర వ్యాప్తంగా 1,654 మంది గెస్ట్ లెక్చరర్లు ఉండగా, ఉమ్మడి జిల్లాలో 158 మంది వరకు ఉన్నారు. వీరంతా ఏళ్ల తరబడి పని చేస్తున్నారు. హనుమకొండ జిల్లాలో 9, వరంగల్ జిల్లాలో 10, జనగామ జిల్లాలో 8, మహబూబాబాద్ 6, ములుగు జిల్లాలో 4, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 4 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ఉన్నాయి. గెస్ట్ లెక్చరర్లకు ఇచ్చే వేతనం కూడా తక్కువే. వారికి ప్రస్తుతం నెలకు రూ.28,080 చెల్లిస్తున్నారు. వీరు నెలకు 72 పీరియడ్లు బోధించాలి. పీరియడ్‌కు రూ.390చొప్పున చెల్లిస్తారు. ఒకనెలలో 120 పీరియడ్లు బోధించినా.. 72 పీరియడ్లకే చెల్లిస్తారు. అయితే గెస్ట్ లెక్చరర్లు 72 పీరియడ్లకే పరిమితం కాకుండా విద్యార్థుల భవిష్యత్తు, వారి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని నెలలో 100 నుంచి 120 పీరియడ్ల వరకు బోధిస్తారు. అతిథి అధ్యాపకుల విధానం 2013 నుంచి అమలులోకి వచ్చింది. అప్పటి నుంచి పని చేస్తున్నా వీరి వేతనం గొర్రెతోక బెత్తెడే చందంగా ఉంది. రెగ్యులర్ లెక్చరర్లకు వేతనాలు రూ.లక్షన్నరకుపైగా ఉన్నా గెస్ట్ లెక్చరర్లకు మాత్రం చెల్లించేది మాత్రం అంతంత మాత్రమే.

రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- ఎంజీఎం ఆస్పత్రి ఆకస్మిక తనిఖీ
- విధులకు హాజరుకాని వైద్యులకు షోకాజ్ నోటీసులు
- ముందస్తు సంతకం చేసిన డాక్టర్ సస్పెన్షన్‌కు సిఫారసు


రోగుల బంధవులతో మాట్లాడుతున్న కలెక్టర్


వివిధ విభాగాల వైద్యాధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

వరంగల్ మెడికల్, జూలై 6: ఎంజీఎం ఆస్పత్రిలో నాణ్యమైన వైద్యం అందించి పేద ప్రజలకు అండగా ఉండాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. శనివారం ఎంజీఎం ఆస్పత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని ఓపీ జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, జనరల్ సర్జరీ, ఎమర్జెన్సీ క్యాజువాలిటీ తదితర విభాగాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించి ఆయా వార్డుల్లో అందుతున్న సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. ఓపీ సేవలు, ఆన్‌లైన్ సేవలను సైతం పరిశీలించి రోజుకు ఎన్ని ఓపీలు చూస్తున్నారని అడిగారు. ఆస్పత్రిలో రోగులకు శుభ్రమైన తాగునీరు అందిస్తారా? అని ప్రశ్నించారు. ల్యాబ్ విభాగాన్ని తనిఖీ చేసి డయాగ్నోస్టిక్ పరీక్షల రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. ఐసీయూ, వెంటిలేటర్లకు సంబంధించి పరికరాలపై ఆరా తీశారు. ఆస్పత్రి రికార్డులను పరిశీలించి సిబ్బంది వివరాలు తెలుసుకొని, సరైన సమయానికి వైద్యులు హాజరై వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అలాగే చిన్నపిల్లల విభాగాన్ని కూడా తనిఖీచేసి వైద్య సేవలు ఎలా అందుతున్నాయో నేరుగా పిల్లల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, డెంగీ, ఇతర వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ పేషెంట్లకు ఇబ్బంది లేకుండా సేవలందించాలని తెలిపారు. అనంతరం వివిధ విభాగాల హెచ్‌వోడీలు, అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎంజీఎంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విధి నిర్వహణలో సమష్టిగా పని చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా అంకిత భావంతో పనిచేయాలన్నారు. డాక్టర్లు, సిబ్బందిపై పర్యవేక్షణ, సమన్వయ లోపాలకు గల కారణాలు తెలపాల్సిందిగా ఎంజీఎం సూపరింటెండెంట్‌ను సంజాయిషీ కోరారు. జూలై నెల హాజరు రిజిస్టర్‌లో ముందస్తుగానే మొత్తం నెల రోజులు సంతకం చేసిన డాక్టర్‌ను సస్పెండ్ చేయాలని డీఎంఈకు సిఫారసు చేసినట్లు కలెక్టర్ చెప్పారు. అన్ని విభాగాల హాజరు రిజిస్టర్ బయోమెట్రిక్ అటెండెన్స్ పరిశీలించి, గైర్హాజరైన డాక్టర్లకు, సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో కృష్ణవేణి, డీఎంఈ డాక్టర్ వాణి, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, ఆర్ఎంవో మురళి, శ్రీనివాస్, అన్ని విభాగాల హెచ్‌ఓడీలు పాల్గొన్నారు.



తనిఖీల్లో తకరారు!

- వాహనదారులపై పార్కింగ్ భారం
- డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వాహనాలు స్టాండ్స్‌కు తరలింపు
- అధిక డబ్బులు వసూలు చేస్తున్న నిర్వాహకులు
- స్టాండ్ నిర్వాహకులు, పోలీసులకు మధ్య ఒప్పందం
- అసహనం వ్యక్తం చేస్తున్న వాహనదారులు

7

లోతట్టు ప్రాంతాల్లో పకడ్బందీ చర్యలు చేపట్టండి

- వరంగల్ కలెక్టర్ సత్యశారద
- వరంగల్ నగరంలో పలు ప్రాంతాల పరిశీలన

వరంగల్ కార్పొరేషన్, జూలై 6: వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురికాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద అధికారులకు సూచించారు. శనివారం వరంగల్ నగరంలోని పలు ప్రాంతాలలో బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి పర్యటించారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. భద్రకాళి బండ్ గేట్‌వాల్ వియర్, రామన్నపేట పెద్దమోరీ, కాపువాడ చెరువు, ఏనుమాములలోని చిన్న వడ్డెపల్లి చెరువు, తదితర ప్రాంతాలతో పాటు నగరంలోని పలు నాలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముంపు నివారణ నిమిత్తం ఇరిగేషన్, ఇంజనీరింగ్ విభాగాల ఉన్నతాధికారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ముంపునకు గురయ్యే ప్రాంతాలను అవసరం మేరకు పంపులను ఏర్పాటు చేయాలని సూచించారు. నాలాలలో ఎన్నటికప్పుడు పూడికతీత తీయాలని, నీరు నిల్వ ఉండకుండా కచ్చా నాలాలు కొట్టి నీటిని బయటకు పంపించాలన్నారు. నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో రేయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్స్, ఇంకుడు గుంతలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బల్దియా ఎస్ఈ కృష్ణారావు, సీఎంహెచ్‌వో డాక్టర్ మల్లం రాజేశ్, ఈఈ శ్రీనివాసరావు, డీఈలు రవికిరణ్, హర్షవర్ధన్, మధుసూదన్‌తో పాటు సీసీ సమద్ పాల్గొన్నారు.


రామన్నపేటలో నాలాను పరిశీలిస్తున్న కలెక్టర్, కమిషనర్

UNANIMOUS EPIC BLOCKBUSTER
విజయవంతమైన 2వ వారం
తగ్గించబడిన టికెట్ రేట్స్
మల్టీప్లెక్స్: 295/-, 350/-, సింగిల్ స్క్రీన్: 175/-,110/-, 50/-



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
తారకరామ 70 - కాచిగూడ 10.45,2.15,5.45,9.15
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ (3D) 11.00,2.30,6.00,9.30
మల్లిఖార్జున 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
భ్రమరాంబ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
తెలుగు 2D
తెలుగు 3D
హిందీ 3D
GLOBAL CINEMAS RELEASE



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న సీఎండీ వరుణ్‌రెడ్డి

విద్యుత్ కార్యాలయాల్లో కన్జ్యూమర్ రిసెప్షన్ డెస్క్‌లు

టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటీ వరుణ్‌రెడ్డి

హనుమకొండ టౌన్, జూలై 6: వినియోగదారులకు మరింత చేరువయ్యేందుకు ఎస్ఈ కార్యాలయం నుంచి మొదలు సెక్షన్ ఆఫీసుల వరకు కన్జ్యూమర్ డెస్క్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటీ వరుణ్‌రెడ్డి తెలిపారు. ఎన్పీడీసీఎల్ పరిధిలోని ఎస్ఈ, డీఈ, ఏడీఈ, ఏఈలతో సీఎండీ శుక్రవారం నక్కలగుట్టలోని విద్యుత్ భవన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ.. రిసెప్షన్ డెస్క్‌ల ద్వారా ఫిర్యాదుల స్థితిని ట్రాక్ చేయడానికి వీలుంటుందని, ఫిర్యాదులను విశ్లేషణ చేసుకోవచ్చన్నారు. ఒక వేళ ఫిర్యాదుపై వినియోగదారుడు సంతృప్తి చెందకపోతే ఫిర్యాదు పునరావృతం అవుతుందన్నారు. ఫిర్యాదులను సంబంధిత ఎస్ఈ, డీఈ, ఏడీఈ, ఏఈలు పర్యవేక్షిస్తారన్నారు. టీజీ ఎన్పీడీసీఎల్‌లో మొట్టమొదటిసారిగా విద్యుత్ బిల్లుపై క్యూఆర్ కోడ్ ముద్రించి వచ్చే నెల నుంచి అందిస్తామన్నారు. ఇప్పటికే వరంగల్ సర్కిల్ పరిధిలో మట్టెవాడ సెక్షన్, హనుమకొండ, భూపాలపల్లి, ఏజే మిల్స్, ఈఆర్‌ఓలలో ముద్రించి ఇస్తున్నట్లు తెలిపారు. ప్రమాదభరితంగా ఉన్న విద్యుత్ స్తంభాలను వెంటనే సరిచేయాలని అధికారులకు సూచించారు. ట్రిప్పింగ్స్, బ్రేక్ డౌన్స్, అంతరాయాలు లేకుండా మెరుగైన విద్యుత్‌ను అందించేందుకు అధికారి నుంచి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై పని చేయాలన్నారు. విద్యుత్ సర్వీసుల మంజూరును ఆన్‌లైన్ ద్వారానే చేపట్టాలన్నారు. సబ్‌స్టేషన్‌ల నిర్వహణతో పాటు ఇతర అన్ని రకాల నిర్వహణను యాప్‌లో పొందుపర్చాలన్నారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి డైరెకర్లు అశోక్‌కుమార్, సదర్‌లాల్, తిరుపతిరెడ్డి, మధుసూదన్, సీజీఎంలు రాజుచౌహాన్, తిరుమల్‌రావు, కె.ఎన్.గుట్ట, కె.కిషన్ జీఎంలు గౌతమ్‌రెడ్డి, దేవేందర్, కృష్ణమోహన్, మల్లిఖార్జున్, నాగప్రసాద్, శ్రీనువాస్, శేషారావు, డీఈ ఐటీ. అనిల్‌కుమార్, డీఈ శ్రీధర్‌చారి తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ యూత్ నాయకుడిపై కేసు

వరంగల్ క్రైం, జులై 6: ఒకరిపై దాడి కేసులో 55వ డివిజన్ టీఆర్ఎస్ యూత్ నాయకుడు జి.సాయికుమార్‌పై కేసు నమోదు చేసినట్లు కేయూ ఎస్ఐ సురేష్ తెలిపారు. స్టేషన్ పరిధిలోని గోపాల్‌పూర్ జంక్షన్ సమీపంలోని బెల్టుషాపు నిర్వాహకుడి వంశీపై సాయి దాడి చేసి కొట్టాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
మల్లిఖార్జున 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
మరియు మీ అభిమాన థియేటర్లలో
GLOBAL CINEMAS RELEASE

ఎంజీఎంలో ఒకే ఒక డెంటిస్టు

వైద్యుల కొరతతో ఇబ్బంది పడుతున్న రోగులు ● నియమించాలని డిమాండ్

వరంగల్ మెడికల్, జూలై 6: ఉత్తర తెలంగాణలో పేదల ఆస్పత్రిగా ప్రసిద్ధికెక్కిన ఎంజీఎం ఆస్పత్రిలో దంత వైద్యుల కొరత తీవ్రంగా ఉంది. వందల సంఖ్యలో రోగులు వస్తున్నా.. ఒకే ఒక్క దంత వైద్యుడు తన పరిధిలో సేవలందిస్తూ చేతులు దులుపుకుంటున్నారు. కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న ఆ వైద్యుడిపై అధిక భారం పడుతోంది. ఒకవేళ ఆయన సెలవు పెట్టాండంటే అంతే సంగతులు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే దంత రోగులు వెనుతిరగాల్సిందే.

రెగ్యులర్ వైద్యుడికి ఫారిన్ సర్వీస్

ఈ విభాగంలో హెచ్‌ఓడీగా పని చేస్తున్న ప్రొఫెసర్ ఆరేళ్ల కిందట కాళోజీ నారాయణ రావు ఆరోగ్య విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారిగా ఫారిన్ సర్వీస్‌లోకి వెళ్లారు. అప్పట్లో ఎంజీఎం అధికారులు కూడా ఉన్న ఒక్క ప్రొఫెసర్‌ను వదులుకునేందుకు ఎన్‌ఓసీ ఎందుకు ఇచ్చారో ఇంత వరకు ఎవరికీ అర్థం కావడం లేదు. మొత్తానికి సదరు వైద్యుడు ఫారిన్ సర్వీస్‌లో స్థిరపడిపోయాడు. ఇక మిగిలిన ఒకే ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్ రెండేళ్ల కిందట అసోసియేట్ ప్రొఫెసర్‌గా పదోన్నతిపై వెళ్లిపోయాడు. ఇక ఎంజీఎంలో దంత వైద్య విభాగం వైద్యులు లేని దుస్థితి నెలకొంది. దీంతో తాత్కాలికంగా కాంట్రాక్టు పద్ధతిపై ఓ వైద్యుడిని నియమించారు. ఆ వైద్యుడే రోజు 200 వరకు ఓపీ చూస్తూ విభాగాన్ని నెట్టుకొస్తున్నారు. ఒకవేళ ఆయన సెలవు పెడితే సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన రోగులు వెనుతిరిగిపోవాల్సిందే.

ఎన్ఎంసీ ఆక్షేపణ

దంత వైద్య విభాగంలో రోగుల సంఖ్యకు అనుగుణంగా వైద్యులు లేరని నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఆక్షేపణ వ్యక్తం చేస్తూ తాజాగా లేఖను పంపింది. దంత వైద్య విభాగంలో పీజీలు ఎస్ఆర్‌లు కూడా ఉండకపోవడంతో ఒకే ఒక వైద్యుడిపై భారం పడుతోందని ఎన్ఎంసీ అభ్యంతరాన్ని వ్యక్తం చేసినట్లు సమాచారం.



ఎంజీఎంలో దంత పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు



దరఖాస్తులకు మోక్షం ఎప్పుడో?

కాకతీయ మెడికల్ కళాశాల, ఎంజీఎం ఆస్పత్రిలో కాంట్రాక్టు పద్ధతిపై విధులు నిర్వర్తించేందుకు ఒక అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టు కోసం దరఖాస్తులు స్వీకరించారు. ఈ దరఖాస్తు స్వీకరించి నెలలు గడుస్తున్నా కనీసం పరిశీలనకు నోచుకోనట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా కేఎంసీ అధికారులు పేద రోగుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని వెంటనే అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలనే డిమాండ్ వ్యక్తం అవుతోంది.

సంఖ్యను పెంచాలి

పేదల ఆస్పత్రిలో దంత వైద్యం కోసం వస్తున్న రోగుల సంఖ్యకు అనుగుణంగా వైద్యుల సంఖ్యను పెంచాలని రోగులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇంత పెద్ద ఆస్పత్రిలో ఒకే ఒక వైద్యుడు ఉండటం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రిన్సిపాల్, డీఎంఈ, జిల్లా మంత్రులు స్పందించాలని రోగులు కోరుతున్నారు.

రూ.100కోట్లతో పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దుతాం

పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

వరంగల్ కల్చరల్, జూలై 6: ప్రపంచ ప్రఖ్యాత పర్యాటక క్షేత్రంగా వరంగల్‌లోని భద్రకాళి ఆలయాన్ని రూ.100కోట్లతో అభివృద్ధి చేస్తామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. భద్రకాళి ఆలయంలో శాకంబరీ ఉత్సవాలను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. మాడవీధులు, ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం రూ.30కోట్ల నిధులు ఇవ్వగా, మరో రూ.70 కోట్లు నిధులు వెచ్చించి రూ.100 కోట్లతో అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. వరంగల్ నగరాన్ని మెడికల్ హబ్, ఎడ్యుకేషన్ హబ్, టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. కలెక్టర్ రెండు రోజుల్లో అమ్మవారి ఆలయాన్ని సందర్శించి నివేదికను ప్రభుత్వానికి అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షుడు ఈవీ శ్రీనివాస్, ఎన్ఆర్ఐలు కంచనకుంట్ల శ్రీధర్‌రెడ్డి, కీర్తి, ప్రముఖ పారిశ్రామిక వేత్త బాసని విశ్వప్రసాద్ శోభ, ప్రముఖ వైద్యుడు పోతాని రాజేశ్వరప్రసాద్, డాక్టర్ లలితాదేవితో పాటు వ్యాపారులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ ఈవో శేషభారతి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఏర్పాట్లు పర్యవేక్షించారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి దంపతులు

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS
SUCHIN CINEMAS 9030161

FAMILY ENTERTAINMENT విజయవంతమైన 3వ వారం



శ్రీరామ 70ఎంఎం ఎ/సి -
భువనేశ్వరి 70ఎంఎం ఎ/సి -
పరమేశ్వరి 70ఎంఎం ఎ/సి -
PARAM JYOTHI FILMS 9848028

రోదనల నడుమ అంత్యక్రియలు పూర్తి

దంతాలపల్లి రోడ్డు ప్రమాద మృతులకు పూర్తయిన దహనసంస్కారాలు

కన్నీరుమున్నీరైన గ్రామస్థులు, బంధువులు.. విషమంగానే క్షతగాత్రులు

దంతాలపల్లి, జూలై 6: వరంగల్ - ఖమ్మం జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి దంతాలపల్లి మండలకేంద్రం శివారు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో జరిగిన ఆటో - కారు ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారికి దహన సంస్కారాలు శనివారం రాత్రి పూర్తయ్యాయి. మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామానికి చెందిన పగిండ్ల కొమురయ్య, వాల్యా తండాకు చెందిన భూక్య నరేష్‌తో పాటు తొర్రూరు మండలం వెలికట్టకు చెందిన ఆటోడ్రైవర్ బందు మల్లేష్‌కు వారి వారి గ్రామాల్లో బంధువుల రోదనల నడుమ అంత్యక్రియలు పూర్తయ్యాయి. కాగా, మృతుడు పగిండ్ల కొమురయ్యకు కూతురు హారతి తల కొరవి పెట్టింది. మృతుడు నరేష్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఆయా గ్రామాల్లో పలువురు మృతదేహాలను సందర్శించి సంతాపాన్ని ప్రకటించారు.



ఇంటి ఎదుట కొమరయ్య మృతదేహంను చూసి రోదిస్తున్న బంధువులు

కారు సీజ్ - డ్రైవర్‌పై కేసు

దంతాలపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురిని బలిగొన్న కారును పోలీసులు శనివారం సీజ్ చేసి, డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు. దంతాలపల్లి మండలంలోని రామానుజపురానికి చెందిన బొడ్డు సురేందర్.. ఖమ్మం నుంచి వస్తూ.. దంతాలపల్లి ఆర్టీసీ బస్టాండ్ శివారులో తొర్రూరు నుంచి వస్తున్న ఆటోను ఢీకొనడంతో ఆటోలో ఉన్న పగిండ్ల కొమురయ్య, భూక్య నరేష్, ఆటో డ్రైవర్ బందు మల్లేష్ అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనకు కారణమైన బొడ్డు సురేందర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కరుణాకర్ వెల్లడించారు.

విషమంగానే క్షతగాత్రులు

దంతాలపల్లి మండలకేంద్రంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాద ఘటనలో గాయపడిన తల్లీకూతుళ్లు పగిండ్ల మంజుల, పగిండ్ల అంజలి ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉన్నట్లు ఎస్సై కరుణాకర్ పేర్కొన్నారు. బీరిశెట్టిగూడెంకు చెందిన మృతుడు పగిండ్ల కొమురయ్య, ఆయన సతీమణి పగిండ్ల మంజుల, కుమార్తె అంజలి, బావమరిది కుమార్తె అక్కన్నపల్లి అక్షయ మహబూబాబాద్ మండలం అమనగల్ నుంచి శుక్రవారం రాత్రి బీరిశెట్టిగూడెంకు ఆటోలో బయలు దేరారు. ఈ క్రమంలో దంతాలపల్లి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఆటో, కారు ఢీకొన్న ఘటనలో ముగ్గురు మృతిచెందగా, మంజుల, అంజలి, అక్షయ తీవ్రగాయాల పాలయ్యారు. వీరిని వరంగల్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మంజుల, అంజలి ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉన్నట్లు ఎస్సై కరుణాకర్ తెలిపారు.

డిగ్రీ నాలుగో సెమిస్టర్ ఫలితాల విడుదల

కేయూ క్యాంపస్, జులై 6: కేయూ డిగ్రీ నాలుగో సెమిస్టర్ పరీక్ష ఫలితాలను రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి శనివారం విడుదల చేశారు. వివిధ కోర్సుల్లో 46,139 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 23,114 మంది 50.10 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు రిజిస్ట్రార్ మల్లారెడ్డి తెలిపారు.



ఫలితాలను విడుదల చేస్తున్న దృశ్యం

ట్రాఫిక్ స్తంభాలకు కేబుల్ వైర్లను తొలగించాలి..

వరంగల్ క్రైం, జూలై 6: మూడు రోజుల్లో ట్రైసిటీ పరిధిలో ఉన్న ట్రాఫిక్ స్తంభాలకు ఉన్న కేబుల్ టీవీ, ఇంటర్నెట్ కేబుల్ వైర్లను తొలగించాలని పోలీస్ కమిషనరేట్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ట్రైసిటీ పరిధిలో కొత్తగా ట్రాఫిక్ సిగ్నల్స్ స్తంభాలు ఏర్పాటు చేశామన్నారు. కాగా, పాత సిగ్నల్స్ స్తంభాలకు ఉన్న కేబుల్ వైర్లను తొలగించాలన్నారు. మూడు రోజుల్లో తొలగించకుంటే మున్సిపల్ సిబ్బందితో తొలగిస్తామని కమిషనరేట్ అధికారులు తెలిపారు.

నేడు 'రణధీర సీతక్క' పుస్తక ఆవిష్కరణ

హనుమకొండ కల్చరల్, జూలై 6: రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క జీవన ప్రస్థానంపై ప్రముఖ రచయిత ఆస్నాల శ్రీనివాస్ రాసిన 'రణధీర సీతక్క' పుస్తకావిష్కరణ సభను ఈ నెల 7వ తేదీన జిల్లా పరిషత్ హాలులో నిర్వహిస్తున్నట్లు దొడ్డి కొమురయ్య ఫౌండేషన్ ప్రతినిధులు రాములు, బిల్లా మహేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్థంతి, ఆ పోరాట అమరుల స్మరణలో పుస్తక సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్య అతిథులుగా మంత్రి సీతక్క, ఎంపీ కడియం కావ్య హాజరవుతున్నట్లు తెలిపారు. ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ బుర్ర రమేశ్‌బాబు కీలకోపన్యాసం చేస్తారు. కవులు, కళాకారులు, ప్రజాస్వామికవాదులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

బాలికల హాస్టల్‌లో ఉచిత ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

కాజీపేట జంక్షన్, జూలై 6: రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలికల హాస్టల్‌లో ఉచిత ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మాదిరెడ్డి రవీందర్‌రెడ్డి, మెరుగు హనుమారెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియెట్, ఆపై చదువులు చదివే బాలికలు ఈ నెల 25లోపు ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 28న ఉదయం 10 గంటలకు నిర్వహించే ఇంటర్వ్యూకు బాలికతో పాటు తల్లి లేదా తండ్రి ఎవరైనా ఒకరు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. దరఖాస్తులను హనుమకొండ కనకదుర్గాకాలనీలోని రోడ్ నంబర్1లో గల హాస్టల్‌లో వార్డెన్ శోభారెడ్డికి అందించాలని కోరారు. ఇతర వివరాల కోసం 9676649811లో సంప్రదించాలని కోరారు.

తనిఖీల్లో తకరారు!



- డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వాహనాలు స్టాండ్స్‌కు తరలింపు
- అధిక డబ్బులు వసూలు చేస్తున్న నిర్వాహకులు
- స్టాండ్ నిర్వాహకులు, పోలీసులకు మధ్య ఒప్పందం

డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రమాదాలను అరికట్టాలనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం తనిఖీలు నిర్వహించాలని చెబుతుంటే.. కొంతమంది పోలీసు అధికారులు దాన్ని ఆసరాగా తీసుకొని డబ్బులు దండుకుంటున్నారు. ఆర్టీసీ స్కూటర్ పార్కింగ్, బస్టాండ్ చుట్టూరా ఉన్న పార్కింగ్ కేంద్రం నిర్వాహకులతో ముందే ఒప్పందం కుదుర్చుకుని వాహనదారుల నుంచి అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. రోజుకిన్ని వాహనాలను పార్కింగ్ కేంద్రాలకు తరలించాలని లక్ష్యం పెట్టుకుని మరీ వాహనాలను స్కూటర్ స్టాండ్‌కు తరలిస్తుండడం విస్మయానికి గురిచేస్తోంది. ఈ క్రమంలో రాత్రి పూట మద్యంషాపులతో పాటు, నగర శివారు భీమారం, ఎర్రగట్టు గుట్ట ఏరియాలో వాహన తనిఖీలను చేపట్టి వాహనాలను స్వాధీనం చేసుకొని పార్కింగ్ కేంద్రాలకు తరలిస్తూ వాహనదారుల జేబులకు చిల్లులు వేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.



హనుమకొండ టౌన్, జూలై 6 : డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వాహనదారుల నుంచి పార్కింగ్ పేరిట ఆయా స్కూటర్ స్టాండ్స్ నిర్వాహకులు ఇష్టారాజ్యంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. ఈ వసూళ్లలో కొంత ట్రాఫిక్ పోలీసులకు ముడుతుందనే ఆరోపణలున్నాయి. స్టాండ్ నిర్వాహకులతో ముందస్తుగా కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఈ దందా సాగుతుందనే విమర్శలున్నాయి. ముఖ్యంగా హనుమకొండ ట్రాఫిక్ పోలీసుస్టేషన్ పరిధిలో ఈ దందా ఎక్కువగా సాగుతోందనే ఆరోపణలు ఉన్నాయి.

వాహనం పట్టుబడితే అంతే..

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ వాహనదారుడికి వాహనం ఇచ్చేది లేదని ట్రాఫిక్ పోలీసులు చెబుతుంటారు. మత్తులో ఉన్న వ్యక్తికి వాహనం ఇచ్చి ప్రమాదాలను పెంచాలా..? అని ప్రశ్నిస్తుంటారు. అయితే వాహనదారుల వెంట వచ్చిన సంబంధీకులకు వాహనాలు ఎందుకు ఇవ్వరనే ప్రశ్నకు సమాధానాలు చెప్పరు. అయితే వాహనాలను నగరంలోని పార్కింగ్ కేంద్రాలకు తరలించి భారాన్ని మోపుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వ్యక్తికి కౌన్సెలింగ్ నిర్వహించి, కోర్టులో హాజరపరిచి తీర్పు వెల్లడించే వరకు ఆ వాహనం పార్కింగ్ కేంద్రాల్లోనే ఉంటుంది. ఈ లోపు నిర్వహకులు వారి ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నారని బాధితులు వాపోతున్నారు. బాధితులు కోర్టులో చెల్లించే జరిమానా కంటే పార్కింగ్‌కు చెల్లించే డబ్బులే తడిసి మోపడవుతున్నాయని వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

సిబ్బంది ఇష్టారాజ్యం

హనుమకొండ ట్రాఫిక్‌లో పోలీస్‌స్టేషన్‌లో పనిచేసే ఓ ఆర్ఎస్ఐ హోంగార్డులపై ఒత్తిడి తెస్తూ భారీ లోడుతో వచ్చే వాహనాలతో పాటు కొంత మంది వ్యాపారస్థుల దగ్గర వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ స్టేషన్ అధికారి మాత్రం చూసీచూడనట్లుగా ఉండడంతో ఆ ఆర్ఎస్ఐ ఆడిందే ఆటగా నడుస్తోందని సిబ్బంది చర్చించుకుంటున్నారు. సీపీ దృష్టిసారించి ట్రాఫిక్ పోలీసుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని పలువురు వ్యాపారస్థులు, వాహనదారులు కోరుతున్నారు.

ప్రభుత్వ ఉద్యోగి చిక్కితే పండగే..

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ప్రభుత్వ ఉద్యోగి పట్టుబడితే ట్రాఫిక్ సిబ్బందికి పండపండినట్లే.. కేసులో ఇరుక్కుంటే ఉద్యోగం పోతుందనే బెదిరింపులకు పాల్పడి అందినకాడికి దండుకుంటున్నారని విమర్శలున్నాయి. అలాగే కొద్ది రోజులు కిందట ఒక వ్యక్తికి బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షలు చేస్తే ఆల్కహాల్ పర్సంటేజీ రాలేదు. దీంతో బండి కాగితాలు చూపించాలని మరో మెలిక పెట్టగా వాహనదారుడు చూపించకపోవడంతో బండిని పార్కింగ్‌కు తరలించారు. 24 గంటల్లో రూ.250 చెల్లించి బాధితుడు తన వాహనాన్ని తెచ్చుకున్నాడు. కాజీపేట ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నెల రోజులకు ముందు ఓ వ్యక్తి డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడగా పోలీసులు రైల్వే స్కూటర్ స్టాండ్‌కు వాహనాన్ని తరలించారు. ఆ వ్యక్తి 20 రోజుల తర్వాత వాహనం కోసం వెళ్లగా వేలల్లో డబ్బులు అడగగా వాహనాన్ని అక్కడే వదిలేసినట్లుగా సమాచారం.

బైక్ ఢీకొని వృద్ధురాలికి తీవ్ర గాయాలు



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నీలమ్మ

కొత్తగూడ, జూలై 6: రోడ్డుపై వెళుతున్న వృద్ధురాలిని వెనుక నుంచి ద్విచక్రవాహనం ఢీకొనడంతో తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాలప్రకారం.. కొత్తగూడ మండల కేంద్రానికి చెందిన వెలుదండి నీలమ్మ రోడ్డుపై నడుస్తుండగా వెనకాల నుంచి అతివేగంగా, అజాగ్రత్తగా ద్విచక్రవాహనంపై వచ్చిన వ్యక్తి బలంగా ఢీకొట్టాడు. దీంతో నీలమ్మ కుడి కాలు విరిగింది. తలకు బలమైన గాయాలయ్యాయి. స్థానికులు 108కు సమాచారం అదించగా, హనుమకొండలోని ప్రయివేటు ఆస్పత్రికి కుటుంబసభ్యులు తరలించారు. వృద్ధురాలి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపినట్లు కుటుంబీకులు తెలిపారు.

ఐటీఐల్లో రెండో విడత ప్రవేశాలకు దరఖాస్తులు

వరంగల్ ఎడ్యుకేషన్, జూలై 6: ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల్లో రెండో విడత ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా వరంగల్ ఐటీఐ ప్రిన్సిపాల్ ఎల్.జుమ్లానాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. పూర్తి వివరాలకు http://iti.telangana.gov.in అనే వెబ్ పోర్టల్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.

ఎప్‌సెట్ కౌన్సెలింగ్ ప్రారంభం



విద్యార్థినికి ధ్రువపత్రాన్ని అందజేస్తున్న ప్రిన్సిపాల్ బి. ప్రభాకర్

వరంగల్ ఎడ్యుకేషన్, జూలై 6: ఎప్‌సెట్ కౌన్సిలింగ్ ప్రక్రియ శనివారం నుంచి ప్రారంభమైంది. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ఆర్ట్స్ కళాశాల, కేడీసీ, కేయూ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ హెల్ప్‌లైన కేంద్రాల్లో ఎప్‌సేట్ కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా విద్యార్థుల సర్టిఫికెట్లను అధికారులు పరిశీలించి సంబంధించిన ధ్రువపత్రాలను విద్యార్థులకు అందజేశారు. పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసి హెల్ప్‌లైన్ కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి ప్రభాకర్ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేయగా, ఆర్ట్స్ కళాశాల సెంటర్‌లో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేశారు.

గుట్కా పట్టుకున్న పోలీసులు

వరంగల్ క్రైం, జులై 6: వరంగల్ జిల్లా దుగ్గొండి మండల కేంద్రంలో రూ.33వేల విలువ కలిగిన గుట్కాను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. మండల కేంద్రంలో కె.సురేష్ అనే వ్యక్తి నిషేధిత గుట్కా విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో శనివారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేసి గుట్కా స్వాధీనం చేసుకున్నారు. విక్రయదారుడిని అదుపులోకి తీసుకుని స్థానిక పోలీసులకు విచారణ నిమిత్తం అప్పగించారు. ఈ విషయాన్ని సీఐ రవికుమార్ ధ్రువీకరించారు.



WANTED TEACHERS
★ Wanted Teachers to teach 2nd to 5th All Subjects, 8th to 10th Physical Science & IIT, Fluence in English. Contact : New Koutilya SA High School, Kareemabad, Wgl. Cell : 9393949848 AJW-188168

WANTED TEACHERS
★ Wanted Teacher's To teach 1st to 6th English, Maths, Science, Computer. 6th to 10th Maths, Wardens M/F, Cooks, AVSHS, Dharmaram, WGL. Cont : 9848672108 AJW-188406

WANTED
★ యూనివర్స్ క్లీనింగ్ ప్రొడక్ట్స్ హాస్పిటల్స్, కాలేజెస్, షాపింగ్ మాల్స్‌లో మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సం.ప్ర॥ 8341679680 AJW-188410

WANTED
★ Good Communication Skills, Computer Knowledge కలిగిన Pharm D, B Pharmacy & Graduates Resume తీసుకొని 11-07-2024 గురువారం మ॥ 1.00గం॥ వరకు Srinivas Pinnacle Hospitalకి రాగలరు. AJW-159798

WANTED TEACHERS
★ Primary Hindi, High School Hindi. Cont : New Vision High School, Near Girnibavi, Vill. Laknepally, Mdl. Narsampet, Dist. Wgl. Cell : 9550633624, 9849464761 AJW-188264

WANTED
★ WANTED Immediately ZPHS Ontimamidipally Em H.s Invites the applications for the following Posts S.A-Physical Science, Maths, Social Studies, SGT-2, Computer Operator Cum Accountant. Minimum 5 y" teaching exp Schools Can attend the Interview 08-07-24 in School Premises With Original Certificates. Salary negotiable Head master 9849846102 AJM-11853

WANTED
★ Electrical Instructor Qua : Diploma Electrical or I.T.I. CT, Apprentice or I.T.I. Apperentice. 2) Computer Operator. Qua: I.T.I. Computer Pass. Principal Vignan I.T.I. Cont : 9963131316 AJW-188419

WANTED
★ Wanted Lady Teachers to Teach Eng, Social, Hindi, Computer. I to V Classes fluent in English and Experienced are prefered. Cont : 9949439848 AJW-188422

WANTED LAB TECHNICIONS
★ ల్యాబ్ టెక్నీషియన్లు కావలెను. RK మల్టీస్పెషాలిటి హాస్పిటల్, జూలైవాడ, హన్మకొండ. సం.ప్ర॥ 9246890146 AJW-188420

WANTED
★ హన్మకొండ, వరంగల్‌లోని ప్రముఖ ఆఫీసులలో పని చేయుటకు రిసెప్షనిస్టులు, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ కావలెను. జీతం : 8000 - 11000. సం.ప్ర॥ 8309693457 AJW-188418

సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్‌వైజర్స్ కావలెను
★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ మరియు సూపర్‌వైజర్స్ అర్జెంటుగా కావలెను. 8గం॥లు, 12 గం॥లు డ్యూటీలు కలవు జీతం : 11000-16000. సం.ప్ర॥ 9440414616 AJW-188417

అర్జెంట్‌గా కావలెను
★ ప్రముఖ సంస్థ యందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన Marketing Executives మరియు Electricions వెంటనే కావలెను. సం.ప్ర॥ 9392290593 AJW-5711

PLOT FOR SALE
★ మామునూర్‌లో కూడా లే అవుట్ రెండు దిశలా చౌరస్తా నుండి మరియు జ్యోతిబాపూలె ఆశ్రమ పాఠశాల ప్రక్క నుండి 800 మీటర్ల దూరంలో పెన్షన్‌పూరా డాంబర్ రోడ్డుపై సౌత్ ఫేసింగ్ 263 అమ్మకానికి కలదు. సెల్ : 9032111600. AJW-159790

PLOT FOR SALE
★ HNK SR College, Battupally, KZP-WGL Bye pass Road లో 36x50 or 72x50 Size లో 200 or 400 Sq.Yards LRS కలిగిన Registred Plot for Sale. Cont : 7702571880 AJW-186148

PLOT FOR SALE
★ KLN Reddy Colony, DCB Bank ప్రక్కన గల 50Ft Road Facingతో 600 Yards, Commercial Plot అమ్మకమునకు గలదు. Genuine Parties Can Contact : 7981257380 AJW-188412

PLOT FOR SALE
★ ములుగు బస్టాండ్, (Opp: Hero Honda Show Room) మెయిన్‌రోడ్డుకు దగ్గరగా 400 చదరపు గజాల ఓపెన్ ప్లాటు అమ్మబడును. సెల్ : 9154248211, 9603058589 (నో బ్రోకర్స్) AJW-7606

PLOTS FOR SALE
★ KUDA LAY OUT PLOTS For Sale. హసన్‌పర్తి నుండి 1KM దూరంలో జయగిరికి వెళ్లే దారిలో కూడా లే అవుట్ ప్లాట్స్ తక్కువ ధరకే అమ్మబడును. సం.ప్ర॥ 9281141001 AJW-3917

PLOTS FOR SALE
★ హన్మకొండ చౌరస్తాకు దగ్గర రెడ్డికాలనీ, కుమార్‌పల్లిలో తూర్పు, పడమర, ఉత్తరం రోడ్డు గల 140, 150, 175 గజాల ఖాళీస్థలం మరియు 100 గజాలలో ACC ఇల్లు అమ్మకానికి కలదు. సం.ప్ర॥ శ్రీనివాస్ : 7396946530 AJW-188363

FLAT FOR SALE
★ FLAT FOR SALE HUNTER ROAD, WARANGAL 3BHK FLAT 1970 SFT. 2nd FLOOR, WITH WOOD WORK @ YATHIRAJA NILAYAM. GENUINE PERSONS CALL : 9849455000, 9490022014 AJH-001971

FLAT FOR SALE
★ విల్లా హన్మకొండ హంటర్ రోడ్ శ్రీరామ హిల్స్‌లోని గ్రేటెడ్ కమ్యూనిటీలో 150 చ॥గ॥లో నిర్మించిన 2767 Sft. @ 6,000/- per Sft. N/Fతో విల్లా అమ్మబడును. Ready to Occupy అదాలత్ నుండి 5 ని॥లో Drive చేరవచ్చు. Cont : 8121577958 AJW-3699

LAND FOR SALE
★ Gwmc పరిధి మొగిలిచర్లలో తెలంగాణ పట్టా పాసుబుక్ గల 12 గుంటల భూమి, 30 ఫీట్ల రోడ్డు, క్లియర్ టైటిల్ గల భూమి అమ్మబడును. Cell : 9676444414, 9000102108 AJM-11868

LAND FOR SALE
★ ధర్మసాగర్ మండలం, బంజేరుపల్లి శివారులో సర్వేనెం. 63/C/2 లో 1 ఎకరం 20 గుంటల వ్యవసాయ భూమి అమ్మబడును. సం.ప్ర॥ 9849359714, 6309306757 AJW-188360

HOUSE FOR SALE
★ HYD హైవేరోడ్‌కు కరుణాపురంలోని షాలీమార్ ఫంక్షన్‌హాల్ ఎదురుగా 216 చ॥గ॥లలో నిర్మించిన ఇంటి నెం.3-5/12/11/3 గలది అమ్మబడును. సం.ప్ర॥ 9573321293 AJW-188361

HOUSE FOR SALE
★ హనుమకొండ అలంకార్ జంక్షన్ సమీపంలోని కాపువాడలో 72 గజాల G+2 ఇల్లు అమ్మబడును. సంప్రదించండి : 8309294359 AJW-188364

HOUSE FOR SALE
★ కేవలం రూ॥ 26 లక్షలకే డబుల్ బెడ్‌రూం హౌస్ EMI పద్ధతిలో అమ్మబడును. బ్యాంకులోన్ సౌకర్యం కలదు. సంప్రదించండి : 9573689941 AJW-188364

HOUSE FOR SALE
★ హన్మకొండ చింతగట్టు BGR SKY స్కూల్ ప్రక్కన 100 గజాల్లో G+1 East Facing ఇల్లు 2 అమ్మబడును. పైన డబుల్ బెడ్‌రూం, క్రింద పార్కింగ్ ఓపెన్. సం.ప్ర॥ 8978089901, 6281144016 AJW-188407

HOUSE FOR SALE
★ ఖాజీపేట బాపూజీనగర్ మెయిన్‌రోడ్‌లో 108 చ॥గ॥ డాబా Shope cum House అమ్మబడును. ధర : 1,40,00,000/- Negotiable / Genuine. సం.ప్ర॥ 6302469119, ఇ.నెం.1-6-126/1, వెంకటరమణ కిరాణం. AJW-188356

కమర్షియల్ బిల్డింగ్ కిరాయికి ఇవ్వబడును
★ హన్మకొండలోని అలంకార్ జంక్షన్ శరత్ హాస్పిటల్ లైన్‌లో G+4 Each Floore 1550 Sq.Feet with కమర్షియల్ లిఫ్ట్, గల బిల్డింగ్ కిరాయికి ఇవ్వబడును. సం.ప్ర. : 9440505062 AJW-188137

HOUSE FOR SALE
మంచి ఆర్కిటెక్చరల్ డిజైనతో ఇండిపెండెంట్
Luxurious Building in 300 Sq.Yds, Plot in Prime Location, Road No.9, Advocates Colony, Hanamkonda. Ground Floor with Two Single Bed Room Portions; First & 2nd Floor Duplex House with 3 Bed - 4 Bath, Two Full Sized Balconies, Wardrobes, Modular Kitchen, Marble Flooring, Survelliance System, etc.,
Contact / Whatsup :
9550398128

LEASE / RENT
★ వడ్డేపల్లి ఫిల్టర్‌బెడ్ మెయిన్‌రోడ్ N/E Corner G+2 బిల్డింగ్ (5000Sft) కమర్షియల్‌కు Rentకి ఇవ్వబడును. Lift ఉంది. సం.ప్ర॥ 9703061839, 9908680888 AJW-188411

LEASE / RENT
★ జూలై వాడలో 1st Floor 2400 Sft (5 Rooms + 3 Halls) కిరాయికి ఇవ్వబడును. Suitable for Offices or Hostel Etc., Cont : 9959726765 AJW-188421

TO-LET
★ 3 Shutters (720sft) South Facing, at hunter Road Main Road, adjusent to zoopark for Rent with furniture, suitable for electrical, Sanitary & Painting Shop. Cont : 9849652662 AJW-188136

HOTEL FOR SALE
★ హన్మకొండలోని చింత గట్టు క్యాంపు ముందు ఉన్న G.P Mess hotel ఫర్నీచర్ అమ్మబడును. సం.ప్ర॥ 9705864281 AJM-11859

HOME TUITION
★ STATE/CBSE THOSE WHO NEED HOME TUITION FROM 1st Class to10th. Contact : 7095065095 AJW-188422

అడ్మిషన్లకై సంప్రదించండి
★ M.P.H.W (నర్సింగ్) (M/F), 2) ల్యాబ్ టెక్నీషియన్, 3) ఆపరేషన్, అనస్థీషియా టెక్నీషియన్, 4) ఆప్తాల్మిక్, ఆప్టోమెట్రి, రేడియోగ్రఫి. విద్యార్హత : SSC, Inter డిగ్రీపాస్ మరియు ఫెయిల్. సం.ప్ర॥ 9177631014 AJW-188416

నలంద గోల్డెన్ ఆఫర్
★ ఓపెన్ 10th, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ, పీజీ, అక్టోబర్ పరీక్షలతో 100% పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగాలు పొందండి. ప్రైవేట్ అడ్మిషన్స్ జరుగుచున్నవి. సంప్ర : 8019383310 AJH-002488

3+2 స్కీం కలదు

CHANGE OF NAME
★ I, HAIMAVATHI, spouse of ARMY NO.JC221951P N/Sub CHINTA PRASAD, Resident of H.No.11-29-11, Near CKM College, Deshaipet Road, Warangal Dist. Telangana-506002. have changed my name from HAIMAVATHI to CHINTA HYMAVATHI vide Affidavit dated 02-07-2024 before G.NAGENDRA MANI PRASAD Advocate and Notary, Warangal. AJW-2230

డాక్యుమెంట్ పోయినది
★ నేను నా యొక్క ఇంటి సామాను Labour Colony, Mulugu Road to HNK న్యూ శాయంపేటకి మార్చుచుండగా DCNo. 5542/2014 సంబంధించిన Document M. Rajanikanth & N. Vijayalaxmi పేరు మీద గల ప్లాట్ నెం.17, 288 చ॥గ॥ గ్రా॥ మడికొండ గల Documents పోయినవి. ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది నంబర్‌కు సంప్రదించి ఇవ్వగలరు. Cont : 9490379157 AJW-188145

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ : నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్.రావు. Cont : 9849145043, 9866584455. AJW-188140

భద్రకాళి వాటర్ ప్రూఫింగ్
★ వర్షాకాలంలో స్లాబ్, సైడ్ గోడ, వాటర్ ట్యాంక్, బాత్రూమ్, ఓపెన్ టెర్రస్, బాల్కనీ, బిల్డింగ్ లీకేజి సమస్యలను కెమికల్స్ ద్వారా టెక్నికల్ వర్కర్స్‌తో 100% గ్యారంటీతో అరికట్టబడును. ఫోన్ : 7989775119 AJH-002491

స్టార్ హోం కేర్ సర్వీస్
★ స్టార్ హోంకేర్ వంట, ఇంటి పని చేయుటకు వృద్ధులను, పేషెంట్స్‌ను, చిన్న పిల్లలను 12 గం॥ 24గం॥లు చూసుకొనుటకు మీ ఇంటికే కేర్ టేకర్స్ పంపించబడును. సంప్ర: 8186926067, 8977263124 AJW 5713

HEALTH CARE
★ ఆత్మీయ రిహాబ్ సెంటర్ యందు వృద్ధులకు మరియు పక్షవాతం, సర్జరీ తరువాత రికవరీ కోసం, క్యాన్సర్ పేషెంట్స్ కొరకు అవసరమగు 24 గం॥ల సేవలు అందించబడును. సంప్ర: 6281476205, 9440325526. AJM-11695

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ 9985400013, 8978510273
వరంగల్ 9985406150, 9985408173
జనగామ 9866431354
మహబూబాబాద్ 9985418040
తొర్రూర్ 9985418040
నర్సంపేట 9985418040
భూపాలపల్లి 9985401232
పరకాల 9985401232

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారులతో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - సిడిసిటి

వెహికిల్ షెడ్డులో రచ్చ.. రచ్చ..

మెకానిల్‌కు, సూపర్‌వైజర్‌కు మధ్య గొడవ ● అధికారులకు ఇరువర్గాల ఫిర్యాదు

వరంగల్ కార్పొరేషన్, జూలై 6: గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ పరిధి బాలసముద్రంలోని బల్దియా వెహికిల్ షెడ్డులో జరిగిన గొడవ రచ్చకెక్కింది. శనివారం షెడ్డులో అక్కడి మెకానిక్‌లకు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి మధ్య జరిగిన గొడవ రచ్చరచ్చగా మారింది. షెడ్డులో పెద్దఎత్తున గొడవ జరగడంతో చుట్టుపక్కల వారు అక్కడకు చేరుకుని ఇరువర్గాలను సముదాయించారు. ఈ క్రమంలో కొంతసేపు మెకానిక్‌లు పనులు మానేసి నిరసన తెలిపారు. వివరాల్లోకి వెళితే..

బాలసముద్రంలోని బల్దియా వాహనాల మరమ్మతు కేంద్రంలో ముగ్గురు మెకానిక్‌లతో పాటు ఇద్దరు పంక్చర్లు అతికించే సిబ్బంది పనిచేస్తారు. అయితే ఇటీవల షెడ్డులో జరుగుతున్న దొంగతనాలపై అక్కడ పని చేసే సిబ్బందిని గుర్తించిన అధికారులు.. వారిని తొలగించి కొత్త వారికి అవకాశం ఇచ్చారు. అయితే బల్దియా కార్యాలయంలో ఆరోపణలు ఎదుర్కొన్న ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని బల్దియా షెడ్డులో నియమించారు. అందులో సదానందం అనే ఓవర్ స్టోరేజీ డ్రైవర్‌ను ఇక్కడ నియమించారు. ఈయన షెడ్డు ఇన్‌చార్జి అధికారులైన ఈఈ, డీఈల సహకారంతో షెడ్డు సూపర్‌వైజర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. దీంతో సదానందం అక్కడ పని చేసే మెకానిక్‌లు, సహాయ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బందిపై అజమాయిషీ చెలాయిస్తున్నాడు. ఇది సహించలేని మున్నా అనే మెకానిక్ శనివారం తిరగబడ్డాడు. దీంతో ఇరువర్గాల మధ్య పెద్ద ఎత్తున గొడవ చోటు చేసుకుంది. ఒకరిని ఒకరు నెట్టి వేసుకున్నారు. అక్కడి సిబ్బంది కలుగ జేసుకుని సదానందం, మున్నాలను విడిపించారు. అక్కడి వారు వీరి గొడవను వీడియో తీసి వైరల్ చేశారు. ఇరువర్గాలు బల్దియా అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. బల్దియా షెడ్డులో జరిగిన గొడవపై అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి. దీనిపై సంబంధిత అధికారులను వివరణ కోరేందుకు ఫోన్ చేయగా స్పందించలేదు.



మాట్లాడుతున్న ఎస్‌వీఎస్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ తిరుమల్‌రావు

విద్యార్థులు నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలి

ఎస్‌వీఎస్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ తిరుమల్‌రావు

భీమారం, జూలై 6: విద్యార్థులు నైపుణ్యాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఎస్‌వీఎస్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.తిరుమల్‌రావు అన్నారు. హనుమకొండ భీమారంలోని ఎస్‌వీఎస్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్‌లో శనివారం ఇండస్ట్రీ, ఇనిస్టిట్యూషన్ ఇంటరాక్షన్ ప్రోగ్రాం నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం డాక్టర్ తిరుమల్‌రావు మాట్లాడుతూ.. ఇంజనీరింగ్, ఫార్మసీ, బిజినెస్ మేనేజ్‌మెంట్ వంటి ప్రొఫెషనల్ కోర్సులకు సంబంధించిన కార్యక్రమాల ప్రాధాన్యతను వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పరిశ్రమలోని నిపుణులతో మమేకమై వారి అనుభవంతో కెరీర్ పరంగా ముందుండాలని సూచించారు. ప్లేస్‌మెంట్స్‌లో విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చే ఇలాంటి కార్యక్రమాలు తరుచూ నిర్వహిస్తాయని ఆయన విద్యార్థులకు హామీ ఇచ్చారు. మల్టీనేషనల్ కంపెనీ అసోసియేట్ డైరెక్టర్ గణేష్ రమేశ్ ప్రొఫెషనల్ కెరీర్‌ల కోసం రిక్రూట్‌మెంట్ ప్రక్రియకు అవసరమైన నైపుణ్యాలు, జ్ఞానం గురించి వివరించారు. వివిధ పారిశ్రామిక రంగాల్లో తాజా సాంకేతిక పరిణామాలపై కూడా ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలకు చెందిన డైరెక్టర్లు హరిప్రశాంత్, సూరజ్ శర్మ, ఆదిత్య కుమార్, నీరజా కేసరి, వైష్ణవి, ప్రముఖ కంపెనీల డైరెక్టర్లు, ఎండీలు పాల్గొన్నారు.

ఫీటల్ మెడిసిన్ ఆస్పత్రిలో అరుదైన చికిత్స



మాట్లాడుతున్న డాక్టర్ శిరీషరెడ్డి

వరంగల్ మెడికల్, జూలై 6: అంజియో ఎంబోలైజేషన్ అనే పద్ధతి ద్వారా గర్భిణికి కోరియాంజియోమ అనే కణతికి రాష్ట్రంలోనే తొలిసారిగా చికిత్స అందించి తల్లి, బిడ్డ ప్రాణాలను కాపాడినట్లు హనుమకొండలోని ఫీటల్ మెడిసిన్ సెంటర్ వైద్యురాలు డాక్టర్ శిరీషరెడ్డి తెలిపారు. ఈ తరహాలో చికిత్స భారత దేశంలో మూడోదని, రాష్ట్రంలోనే తొలిసారి హనుమకొండలో నిర్వహించినట్లు తెలిపారు. వరంగల్ రంగశాయిపేటకు చెందిన వేమునూరి హారిక 27 వారాల గర్భవతి. కడుపునొప్పితో గైనకాలజిస్టు డాక్టర్ వరలక్ష్మీని సంప్రదించిందని, అయితే స్కానింగ్ కోసం తమ వద్దకు పంపగా సుమారు 10 సెం.మీ. కణతి గర్భం దగ్గరలో ఉందని, దీనివల్ల గర్భంలో ఉన్న శిశువుకు రక్తం సరఫరా తగ్గడం, శిశువు గుండెపై తీవ్ర ప్రభావం చూపుతుందని స్కానింగ్‌లో గుర్తించామన్నారు. గర్భిణీ ఇష్టం మేరకు కోరియాంజియోమ అనే కణతిని అంజియో ఎంబోలైజేషన్ అనే పద్ధతిలో అత్యంత సమర్థవంతంగా పనిచేసి ఈ నెల 5వ తేదీన ప్రసవం చేసినట్లు తెలిపారు. శిశువు 2.75 కేజీలతో ఆరోగ్యంగా ఉందని, ఈ తరహా చికిత్సను విజయవంతం పూర్తి చేసినట్లు డాక్టర్ శిరీషరెడ్డి వెల్లడించారు.

భీమునిపాదంలో జల సవ్వడి

పెరుగుతున్న పర్యాటకుల తాకిడి
కనువిందు చేస్తున్న జలపాతం



గూడూరు (మహబూబాబాద్ జిల్లా), జూలై 6 : గూడూరు మండలంలోని సీతానగరం శివారు కొమ్ములవంచ పరిధి అటవీప్రాంతంలో పచ్చని ప్రకృతినడుమ నిరంతరం జలధారతో ఆలరిస్తున్న భీమునిపాదం జలపాతం 70 అడుగులపై నుంచి జాలువారుతున్న వాటర్ ఫాల్స్‌ను చూసి పర్యాటకులు అబ్బురపోతున్నారు. శనివారం కురిసిన వర్షానికి భీమునిపాదంలో పర్యాటకుల సందడి పెరిగింది. రోజురోజుకు పర్యాటకుల సందడితో రద్దీగా మారుతుంది. ఆకాశంలో విరిసిన హరివిల్లు, మేఘాలను మోసుకువస్తున్నట్లు.. రాళ్లమీద నుంచి దూదిపింజెలు లోయలోకి దూకుతున్నట్లు 70 అడుగులపై నుంచి మంచు తెరలను తలపిస్తూ నీటి ధారాలు పడుతుంటే చూసే కన్నులకు ఎంతో హాయి... ఆకుపచ్చని ప్రకృతిలో గలగల పారే సెలయేరు ఒక్కసారిగా మాయమై గుట్టలమీది నుంచి కిందికి జాలువారుతుంటే మనస్సు పులకరిస్తుంది. ఈ రమణీయ దృశ్యాలకు నెలవు శోభలీల్లే సోయగాలులకు నెలవు భీమునిపాదం. ఈ వర్షకాలంలో పచ్చపచ్చని ప్రకృతిలో గలగల పారేటి సెలయేటి మధ్య సేద తీరుదాం రండి అంటూ భీమునిపాదం జలపాతం పిలుస్తోంది.



ఆంధ్రజ్యోతి WARANGAL CITY 8

వరంగల్ సిటీ

● వరంగల్ ● ఖిలావరంగల్ ● గీసుగొండ ● సంగెం

ఆదివారం 7 జూలై 2024

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు



రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు

గీసుగొండ, జూలై 6: జానపాక వద్ద రోడ్డుపై ఉన్న విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా మారాయని స్థానికులు వాపోతున్నారు. వరంగల్ -నర్సంపేట ప్రధాన రోడ్డు విస్తరణ సమయంలో రోడ్డుపై ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించకపోవటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని మండిపడుతున్నారు. వాహనాల ఓవర్‌టేక్ చేసే సమయంలో పలుమార్లు వాహనాలు అదుపుతప్పి పడినట్లు వారు అంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాలు తొలగించాలని కోరుతున్నారు.



సారయ్యకు బొకే అందజేస్తున్న కార్పొరేటర్లు

ఎమ్మెల్సీ సారయ్యకు అభినందనలు

మట్టెవాడ, జూలై 6: ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య కాంగ్రెస్ పార్టీలో చేరడంతో వరంగల్ తూర్పు నియోజకవర్గంకు సంబంధించిన కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలిపారు. శనివారం మట్టెవాడలోని ఎమ్మెల్సీ సారయ్య ఇంటి వద్ద కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు బొకేలు అందజేసి అభినందనలు తెలిపారు. సారయ్య తిరిగి కాంగ్రెస్‌లో చేరడంతో హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్, పోశాల పద్మ, మాజీ కార్పొరేటర్లు తత్తరి లక్ష్మణ్, దామోర సర్వేశ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోరంట్ల రాజు, చిప్ప వెంకటేశ్వర్లు, మార్త ఆంజనేయులు, బాలరాజు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి



సమావేశంలో ప్రసంగిస్తున్న రవి

ఖిలావరంగల్, జూలై 6: కేంద్రం ప్రజావ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని సీపీఐ జిల్లా కా ర్యదర్శి మేకల రవి డిమాండ్ చేశారు. శనివారం శివనగర్‌లోని తమ్మెరభవన్‌లో మేడిది అశోక్ అధ్యక్షతన ఖిలావరంగల్ మండల సీపీఐ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమా వేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భారతీయ న్యాయసమితి ఎవిడియెంట్స్ చట్టాన్ని భారతదేశ సాక్షాసహిత డీఎస్సీ యూపేగా పేరు మార్చి కార్మికుల, వ్యక్తి స్వేచ్ఛను, హక్కులను కాలరాస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎస్‌కే బాషుమియా, సీపీఐ వరంగల్ మండల కార్యదర్శి బుస్స రవిందర్, సహాయ కార్యదర్శి గుండె బద్రి, కుమార్, పి. రమేష్ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్స్ యూనియన్ ఏర్పాటు



ఆటో డ్రైవర్స్ యూనియన్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

పోచమ్మమైదాన్, జూలై 6: ఆటో డ్రైవర్స్ సంక్షేమం కోసం అరెపల్లిలో శనివారం యువ తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర కార్యాలయం ఘనంగా ప్రారంభమైంది. కార్పొరేటర్ జన్ను షిబారాణి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు జన్ను అనిల్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఇంగె శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా దార సూరి, కోశాధికారిగా అరవింద్, ఉపాధ్యక్షులు రాపర్తి యాకూబ్, రేగుల రవి, వ్యవస్థాపక అధ్యక్షుడు సారా మహేందర్, ప్రచార కార్యదర్శులు జక్రిపోతుల రమేష్, సంగెకారి శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

ట్రాఫిక్ సీఐని కలిసిన చిరు వ్యాపారులు



సీఐకి బొకే అందజేస్తున్న చందర్

మట్టెవాడ, జూలై 6: వరంగల్ ట్రాఫిక్ సీఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణను శనివారం వరంగల్ మట్టెవాడ ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో వరంగల్ ప్రాంతానికి చెందిన చిరు వ్యాపారులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐని శాలువాతో సత్కరించి, బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షుడు గజ్జల లింగమూర్తి, ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ సంగరబోయిన చందర్, ఎండి.షఫీ, ఎండి.సయ్యద్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

గీసుగొండ, జూలై 6: ప్రతీఒక్కరు సామాజిక బాధ్యతతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అర్చన అన్నారు. నందనాయక్ తండా, మంగళితండాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం వైద్యశిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ సదానంద, సూపర్‌వైజర్‌లు కిరణ్‌కుమార్, స్వరూప, ఏఎన్‌ఎంలు రత్నవల్లి, రమ, హెల్త్ అసిస్టెంట్ లచ్చయ్య, ఆశా వర్కర్‌లు పాల్గొన్నారు.

కోటలో మౌలిక వసతులు కరువు

పర్యాటక కేంద్రంలో అధ్వానంగా రోడ్లు, డ్రైయినేజీలు

దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకొని ఖిలావరంగల్

ఖిలావరంగల్, జూలై 6: పర్యాటక ప్రాంతమైన ఖిలావరంగల్ కోటలో మౌలిక వసతులు లేక పర్యాటకులు, స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లు, డ్రైయినేజీలు, విద్యుత్ దీపాలు, తాగునీరు, స్టాటిక్ ట్యాంక్‌లు తదితర వసతులు లేక ఇక్కట్లకు గురవుతున్నారు. ఖిలావరంగల్ 37, 38 డివిజన్లలో పడమర కోట, మధ్యకోట, తూర్పుకోటలలోని ముదిరాజ్, పద్మశాలి, యాదవ, ఎస్సీ, ఎస్టీకాలనీలతో పాటు మధ్యకోటలో వండ్రంగి, మంగళి, గౌడ, రజక, యాదవ, ముస్లిం, తదితర కాలనీలతోపాటు తూర్పుకోటలో ముదిరాజ్, పెరిక, ఎస్సీ ఎస్టీకాలనీలున్నాయి. పాలకులు మారినా కాలనీలలోని సమస్యలు పరిష్కారం కావడం లేదని స్థానికులు మండిపడుతున్నారు.



మధ్యకోటలో అధ్వానంగా మారిన డ్రైయినేజీలు

కాలనీల్లో పారిశుధ్యలోపం..

మెట్టుకోట నుంచి చెమన్, అమరవీరుల స్థూపం, కాపువాడ, ఎస్సీ, ఎస్టీ కాలనీ వరకు, మధ్యకోట, రాత్రికోటలోని పలుమూలమలుపుల వద్ద అలాగే వండ్రంగి, మంగళి, గౌడ, యాదవ, రజక, ముస్లింకాలనీ రోడ్లు, స్వయంభూ-శంభులింగేశ్వరస్వామి దేవాలయం వరకు ఫీటు లోతు గుంతలు పడి, డ్రైయినేజీలు అధ్వానంగా మారాయి. దీంతో ఇటుగా వచ్చే టూరిస్టు, స్కూల్ బస్సులు, కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు సైతం నడవలేని పరిస్థితులున్నాయి. కోటలోని 37,38 డివిజన్లలో దశాబ్ధాల క్రితం నిర్మించిన డ్రైయినేజీలు కూరుకుపోయి, చెత్తాచెదారంతో నిండిపోయాయి. దీంతో మురుగునీరు బయటకు వెళ్లలేక నివాసప్రాంతాల మధ్యనే నిలిచి అపరిశుభ్రంగా మారుతోంది. మూడు కోటలతోపాటు ఇటీవల శివారు ప్రాంతాలలో నూతనంగా ఏర్పడిన వివిధ కాలనీలలో విద్యుత్‌దీపాలు లేక చీకట్లలోనే మగ్గుతున్నారు. పర్యాటక ప్రాంతమైన ఖిలావరంగల్‌కోటలోని రాతి, మట్టికోట చుట్టూ ముళ్లపొదలు, చెత్తా చెదారాలతో పాటు నిర్జన ప్రదేశాలున్నాయి. అట్టి ప్రాంతాల్లో స్థానికులు వ్యర్థపదార్థాలను పడేయడంతో శివారు ప్రాంత ప్రజలు రోగాలబారిన పడుతున్నారు.

తాగునీటికి కటకట

కాపువాడ, మధ్యకోట, బత్రాజుల కాలనీ, ముస్లిం కాలనీ, తూర్పుకోట, గడ్డమీద, యాదవ, ఎస్సీ, ఎస్టీకాలనీలలో మిషన్‌భగీరథ నీరు సక్రమంగా రావడం లేదు. ధర్మసాగర్ చెరువు నుంచి వచ్చే పైపులు పగడంతోపాటు మరమ్మతులు అంటూ అధికారులు వారి



మధ్యకోటలో అధ్వానంగా మారిన రోడ్డు

నికి ఒకటి, రెండు రోజులుమాత్రమే నీటిని విడుదల చేస్తున్నారు. కాలనీలలో మినీస్టాటిక్ ట్యాంక్‌లను నిర్మించినా అవి కూడా పనిచేయక వెలవెలబోతున్నాయి.

శిథిలావస్థలో నగరపాలక సంస్థ సర్కిల్ కార్యాలయం..

మూడు దశాబ్దాల క్రితం ఖిలావరంగల్‌కోటలో నిర్మించిన నగరపాలక సంస్థ సర్కిల్ కార్యాలయం శిథిలావస్థకు చేరింది. భవనం లోపల, స్లాబ్‌పై పెచ్చులు ఊడిపోయి చాలా ప్రమాద కరంగా మారింది. గతంలో స్లాబ్ పెచ్చులు ఊడిపోయి కార్మికులకు గాయాలైనా సందర్భాలు కూడా ఉన్నాయి. దీంతో కొన్నేళ్లుగా కార్యాలయాన్ని అధికారులు, సిబ్బందిసైతం వినియోగించడం లేదు. వెంటనే నూతన భవనాన్ని నిర్మించాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

జడ్పీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్

వరంగల్ కలెక్టరేట్, జూలై 6: వరంగల్ జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బాధ్యతలు స్వీకరించారు. జడ్పీ చైర్మన్ల పదవీ కాలం ముగియడంతో అన్ని జిల్లాల పరిషత్‌లకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కలెక్టర్‌ను జిల్లా పరిషత్ పాలకవర్గానికి ప్రత్యేక అధికారిగా నియమించడంతో బాధ్యతలు చేపట్టారు. జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు.



కలెక్టర్ సత్య శారదకు పూలమొక్క అందజేస్తున్న జడ్పీ సీఈవో

కలెక్టర్‌ను కలిసిన యూనియన్ నాయకులు

వరంగల్ మెడికల్, జూలై 6: ఎంజీఎం ఆస్పత్రిని సందర్శించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవిని శనివారం టీఎన్‌జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పూలమొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవోస్ యూనియన్ నాయకులు వంశీ, కిరణ్, లక్ష్మీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీకి జయంతి

శంభునిపేట, జూలై 6: భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ముందుంటూ దేశంలో తొలి హిందూవాద రాజకీయ పార్టీని స్థాపించిన డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని 42వ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు తాళ్లపల్లి అర్జున్ అన్నారు. ముఖర్జీ జయంతి సందర్భంగా శనివారం బీజేపీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రంగశాయిపేటలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో 40, 41, 42వ డివిజన్ల అధ్యక్షులు ఆకుతోట రాజ్‌కుమార్, కర్నె వాసుదేవ్, తాళ్లపల్లి అర్జున్, బక్కి రంజిత్, ఆరె కార్తిక్ పాల్గొన్నారు.

●గీసుగొండ: దేశానికి ఒకే చట్టం, ఒకే విధానం ఉండాలని పోరాడిన వ్యక్తి డాక్టర్ శ్యాంప్రసాద్‌ముఖర్జీ అని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దు రాధారపు శివకుమార్ అన్నారు. ముఖర్జీ జయంతి సందర్భంగా మొగిలిచర్లలో మొక్కలు నాటి మాట్లాడారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బిల్లా రమేష్, బీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఆడెపు రమేష్, నాయకులు స్వామి, చంద్రమౌళి, మల్లిఖార్జున్, వెంకన్న పాల్గొన్నారు.



రంగశాయిపేటలో మొక్కను నాటుతున్న బీజేపీ నాయకులు

బాబు జగ్జీవన్‌రామ్‌కు నివాళి

గిర్మాజీపేట, జూలై 6 : నగరంలోని 27వ డివిజన్ ఎల్‌బీఆర్ కాలనీలో శనివారం మాజీ ఉపప్రధాని దివంగత బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి మీసాల ప్రకాష్ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు. కాంగ్రెస్ ఎస్సీసెల్ 27వ డివిజన్ నాయకుడు దౌడ్ నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రకాష్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన జగ్జీవన్‌రామ్ దేశానికి ఉప ప్రధానిగా బడుగు,బలహీన వర్గాల సంక్షేమానికి విస్తృతంగా కృషి చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకురాలు శారద, రమ్య, శ్రీలత, రేణుక, పద్మ, నాజియా, స్వరూప, శ్రీనివాస్, శ్యామల, కనకరాజు,శ్రీను, విక్రమ్ పాల్గొన్నారు.

● పోచమ్మమైదాన్: దేశాయిపేటలో బాబు జగ్జీవన్‌రాం వర్ధంతిని నిర్వహించారు. తెలంగాణ దళిత సేన వ్యవస్థాపకులు జన్ను అనిల్‌కుమార్, కొత్తూరి యాకేందర్ ఆధ్వర్యంలో 13వ డివిజన్ కార్పొరేటర్ సురేష్‌జోషి ముఖ్యఅతిథిగా హాజరై జగ్జీవన్‌రాం విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో జన్ను ఆదాం, జేసీ కొర్నెలు, వేణు, పాలడుగుల సురేందర్, దొడు విజయరావు, సిలువేరు నాగేష్, ఎంకే బాబు, చిన్న, గిన్నారం రాజు, పెండ్యాల కిషన్ పాల్గొన్నారు.



ఎల్‌బీఆర్ కాలనీలోజగ్జీవన్‌రామ్ వర్ధంతిలో ప్రకాష్

బాధిత కుటుంబానికి పరామర్శ

శంభునిపేట, జూలై 6 : నగరంలోని 41వ డివిజన్ శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన దొమ్మాటి రామనర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఈ సందర్భంగా శనివారం బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు రామనర్సయ్య కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో కర్నె రవీందర్, మడూరి చేరాలు, కర్నె వాసుదేవ్, సంపత్, గోపి, రాజేశ్వర్, సాంబయ్య, పాల్గొన్నారు.



రాంనర్సయ్య కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎర్రబెల్లి ప్రదీప్‌రావు



శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న సభ్యులు

సమాజహితులు వైద్యులు

వరంగల్ కల్చరల్, జూలై 6: సమాజహితులు వైద్యులని అంతర్జాతీయ లయన్స్ -320 ఎఫ్ జిల్లా గవర్నర్ కుందూరు వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి ఐఎంఏ కాన్ఫరెన్స్ హాల్‌లో డాక్టర్స్ డే నిర్వహించగా, ముఖ్యఅతిథిగా వెంకటరెడ్డి పాల్గొన్నారు. జిల్లా డాక్టర్స్ చైర్మన్ డాక్టర్ ఆకారపు రాజగోపాల్ అధ్యక్షతన జరిగిన సదస్సులో 40 మంది వైద్యులు వైద్య రంగంలో పనిచేస్తున్న అధ్యాపకులను సత్కరించారు. వెంకటరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ లక్ష్మణమూర్తి, డాక్టర్ చంద్రబాయి, డాక్టర్ విశ్వనాథం, డాక్టర్ సూర్యనారాయణ, డాక్టర్ సత్యనారాయణమూర్తి లాంటి వారి సేవలు మరువలేని వన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి ఎన్.వెంకటేశ్వర్‌రావు, జిల్లా ఉప గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య, డాక్టర్ రామక శ్రీనివాస్, ఎన్. గోపాల్ రావు, పెసరు విజయ్‌చందర్‌రెడ్డి, పిల్లి సాంబశివరావు, జి. చంద్రశేఖర్, బాలాజీ, ప్రవీణ్‌రెడ్డి, సమ్మిరెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎలుకుర్తిలో కొండచిలువ

గీసుగొండ, జూలై 6: ఎలుకుర్తిహవేలి శివారులో కోళ్లఫాం వద్ద 10 ఫీట్ల పొడవైన కొండ చిలువ స్థానికులను భయభ్రాంతులకు గురిచేసింది. శనివారం ఉదయం స్థానికుడు గణేష్ కోళ్ల ఫాం పక్క నుంచి వెళ్తతండగా కొండ చిలువ కనిపించటంతో అతను హడలిపోయి స్థానికులకు, అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చాడు. దీంతో అక్కడికి వచ్చిన అటవీశాఖ సిబ్బంది సమ్మయ్య కొండచిలువను పట్టుకొని వెళ్లాడు.



కొండచిలువను పట్టుకున్న సమ్మయ్య

పర్యావరణాన్ని కాపాడాలి



వనమహోత్సవ ర్యాలీ నిర్వహించిన విద్యార్థులు

వరంగల్ సిటీ, జూలై 6: ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని బాలజ్యోతి హైస్కూల్ కరస్పాండెంట్ పొన్నాజు చక్రపాణి అన్నారు. శనివారం 19వ డివిజన్ వివేకానందకాలనీ బాలజ్యోతి హైస్కూల్‌లో వన మహోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధానోపాధ్యాయురాలు పొన్నాజు దేవిక ఆధ్వర్యంలో ప్లాంటేషన్ డే సెలబ్రేషన్స్ నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలి

మిల్స్‌కాలనీ, జూలై 6: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని ఆ పార్లమెంట్ ప్రభారి డాక్టర్ మురళీధర్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం దేశాయిపేట రోడ్‌లోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో వరంగల్ పార్లమెంట్ ఎన్నికలపై రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీధర్ గౌడ్ మాట్లాడుతూ.. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం పాటుపడిన స్థానిక నాయకుల కృషిని కొనియాడారు. అంతకు ముందు జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకొని సమావేశ ప్రారంభానికి ముందు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, ఆరూరి రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, కుసుమ సతీష్, రత్నం సతీష్‌షా, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, జిల్లా ప్రధానకార్యదర్శి బాకం హరిశంకర్, నియోజకవర్గ కన్వీనర్ పొట్టి శ్రీనివాస్ గుప్త, నాయకులు పోలెపాక మార్టిన్ లూథర్, మాదాసు రాజు, గురుమూర్తి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ పార్లమెంట్ ప్రభారి డాక్టర్ మురళీధర్‌గౌడ్

విశ్వకర్మలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలి

ఖిలావరంగల్, జూలై 6: విశ్వకర్మలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాచమల్ల పున్నమాచార్యులు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం శివనగర్‌లోని సంస్థ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కందోజు వీరాచారి అధ్యక్షతన విశ్వకర్మల సమావేశాన్ని నిర్వహించారు.

ఆయన మాట్లాడుతూ కమ్మరి, వడ్రంగి వృత్తుల వారు స్థాపించుకున్న కుటీర పరిశ్రమలన్నింటికీ 24గంటల ఉచిత విద్యుత్‌ను అందించాలన్నారు. ఇనుము-కలప పారిశ్రామిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బిట్ల చక్రపాణి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ రంగానికి తోడ్పాటును అందించే కమ్మరం-వడ్రంగం వృత్తులకు ప్రభుత్వం ఉచిత విద్యుత్‌ను అందించాలన్నారు. కార్యక్రమంలో అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ వరంగల్ కార్యనిర్వహణ అధ్యక్షుడు కలకోటి కోటి, ప్రధాన కార్యదర్శి రాచమల్ల శంకరాచార్య, సహాయ కార్యదర్శి గన్నోజు మహేంద్రాచారి, కోశాధికారి మడుపోజు సంతోష్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పున్నమాచార్యులు

హత్య కేసులో నిందితుడి అరెస్టు

మద్యం మత్తులో హత్య : ఏసీపీ

మట్టెవాడ, జూలై 6: వరంగల్ రామన్నపేట బట్టల బజార్‌లో ఈ నెల 1న వీరభద్రాచారి హత్య కేసు నిందితుడిని అరెస్టు చేసినట్లు వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్ తెలిపారు. శనివారం మట్టెవాడ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఏసీపీ వివరాలు వెల్లడించారు. బట్టలబజారులోని వేంకటేశ్వరస్వామి గుడి వెనుక గల్లీలో జరిగిన వీరభద్రాచారి హత్య కేసులో శివనగర్ పెరికవాడ ప్రాంతానికి చెందిన నందితుడు టింగిలికారి రవీందర్‌ను శనివారం అరెస్టు చేసినట్లు తెలిపారు. రవీందర్ కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడన్నారు. కొంతకాలం హోటల్‌లో, వరంగల్ బస్టాండ్ దగ్గర పనిచేసి, తర్వాత దేవాలయం వద్ద భిక్షాటన చేస్తూ జులాయిగా తిరిగేవాడన్నారు. వెంకటేశ్వరస్వామి ఆలయం దగ్గర తిరుగుతూ ఆలయం వెనుక గల గల్లీలోని షెటర్స్ దగ్గర ప్రతిరోజు రాత్రి పడుకునేవాడన్నారు. జూన్ 30న రాత్రి పూసల వీరభద్రయ్య మద్యం తాగి వచ్చి అర్ధరాత్రి రవిందర్‌తోపాటే సమీపంలో పడుకునే మానసిక వికలాంగురాలి వద్దకు వచ్చి మహిళ పక్కన పడుకొన్నాడన్నారు. అదే సమయంలో రవీందర్ వచ్చి మహిళ పక్కన ఎందుకు పడుకున్నావని వీరభద్రయ్యతో మద్యం మత్తులో గొడవకు దిగాడని వెల్లడించారు.

గతంలో కూడా రవీందర్, మృతుడు వీరభద్రయ్య ఇదే విషయంపై గొడవ పడ్డారని, జూలై 1న అర్ధరాత్రి ఇద్దరు మళ్లీ గొడవ పడగా రవీందర్ వీరభద్రయ్యను నెట్టివేయగా కిందపడ్డాడని ఏసీపీ వెల్లడించారు. కింద పడ్డ వీరభద్రయ్య లేచి రవీందర్‌ను కొట్టేందుకు రావడంతో, రవీందర్ మళ్లీ వీరభద్రయ్యను నెట్టివేయగా రోడ్డు మీద పడి తలకు గాయమైందని, రవీందర్ పక్కనే ఉన్న సిమెంటు రాయి తీసుకొని వీరభద్రయ్య తలపై మోదీ చంపి పారిపోయాడన్నారు. ఈ హత్య కేసు చేధించడంలో ప్రతిభ కనబర్చిన మట్టెవాడ ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి, ఎస్ఐ నవీన్, పోలీసు సిబ్బందిని వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్ అభినందించారు.



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ నందిరాంనాయక్

కుక్కలు వెంబడించడంతో కిందపడి లారీ డ్రైవర్ మృతి

శంభునిపేట, జూలై 6: కుక్కలు వెంబడించడంతో ద్విచక్ర వాహనం వేగాన్ని పెంచడంతో అదుపుతప్పి కింద పడి ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందిన ఘటన శనివారం మామునూరు పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఖిలావరంగల్ మధ్యకోటకు చెందిన ఎమ్డీ ఖలీల్(50) లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం అర్ధరాత్రి నక్కలపల్లిలో లారీని వదిలి ద్విచక్రవాహనంపై ఇంటికి వస్తుండగా రాంగోపాల్‌పూర్ వద్ద వీధి కుక్కలు వెంబడించాయి. దీంతో ఖలీల్ బైక్ వేగాన్ని పెంచాడు. మరో కుక్క బైక్‌కు అడ్డురావడంతో అదుపు కిందపడ్డాడు. దీంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. వాహనదారులు గమనించి పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాన్ని తరలించారు. విషయం తెలుసుకున్న ఉమ్మడి వరంగల్ జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వేముల భూపాల్ ఉపాధ్యక్షులు హుసేన్, కోశాధికారి జాకీర్‌లతో పాటు పలువురు ఎంజీఎంకు వెళ్లి మృతదేహానికి నివాళులర్పించారు.



ఖలీల్(ఫైల్)



ఆంధ్రజ్యోతి WARANGAL RURAL ఆదివారం 7 జూలై 2024

వరంగల్ రూరల్

• నర్సంపేట • దుగ్గొండి • చెన్నారావుపేట • ఖానాపురం • నల్లబెల్లి • నెక్కొండ • పర్వతగిరి • వర్ధన్నపేట • రాయపర్తి • సంగెం • గీసుగొండ

గుట్కాల పట్టివేత

దుగ్గొండి, జూలై 6 : మండల కేంద్రం, గిర్నిబావిలోని కిరాణ షాపులలో నిషేధిత గుట్కాలను విక్రయిస్తుండగా శనివారం సాయంత్రం టాస్కోఫోర్స్, స్థానిక పోలీసులు కలిసి దాడులు చేసి పట్టుకు న్నారు. ఎస్సై జక్కుల పరమేశ్ కథనం ప్రకారం మండల కేంద్రంలోని సురేశ్ కిరాణంలో రూ.33 వేల విలువ చేసే గుట్కాలు, గిర్నిబావిలోని సుమన్ కిరాణంషాపులో రూ.27వేల విలువ చేసే గుట్కాలను పట్టు కొని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.



దుగ్గొండిలో పట్టుకున్న గుట్కాలు

వృక్షాలుగా ఎదిగేలా పరిరక్షించాలి

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



మొక్క నాటుతున్న ఎమ్మెల్యే మాధవరెడ్డి

ఖానాపురం, జూలై 6 : నాటిన ప్రతీ మొక్క వృక్షాలుగా ఎదిగే విధంగా వాటిని పరిరక్షించి భావి తరాలకు అందించాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. వన మహోత్సవంలో భాగంగా శని వారం అశోక్‌నగర్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సైనిక్ స్కూల్‌లో సామూహిక వన మహోత్సవంలో భాగంగా ఏక కాలంలో 1500 మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జిల్లాస్థాయి అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాగణంలో విద్యార్థులు, అధికారులు, ఐకేపీ, ఈజీఎస్ సిబ్బంది, గ్రామస్థులు నాటిన ప్రతీ మొక్కను ఎమ్మెల్యే మాధవరెడ్డి పరిశీలించారు. మొక్కలు నాటిన విద్యార్థులను అభినందించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌స్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సైనిక్ స్కూల్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. అంతర్గతంగా సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ, మెయిన్ కాంపౌండ్ వాల్ నిర్మాణం, పాఠశాల మధ్యలో నుంచి అశోక్‌నగర్ నుంచి దబీర్‌పేటకు వెళ్లే బీటీ రోడ్డును డైవర్ట్ చేయడం, హెర్బల్ గార్డెన్‌లో సోలార్ పెన్సింగ్ నిర్మాణం తదితర సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుకుండా సైనిక్ స్కూల్‌ను అభివృద్ధి చేసి ప్రత్యేక గుర్తింపు తీసుకువస్తామని అన్నారు. అనంతరం సైనిక్ స్కూల్‌లోని హెర్బల్ గార్డెన్, మ్యూజియంను ఎమ్మెల్యే సందర్శించారు. డీఎఫ్‌వో అనుజ్ అగ్రవాల్‌తో కలిసి ఎమ్మెల్యే పాకాలను సందర్శించారు. డీఎఫ్‌వో మాట్లాడుతూ వన మహోత్సవంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 25లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. విద్యార్థులకు పాఠశాల స్థాయినుంచే అడవుల ప్రాధాన్యత, పర్యావరణపరిరక్షణపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు, డీఆర్డీవో కౌసల్యాదేవి, డీఏవో ఉషాదయాల్, డీటీడీవో సౌజన్య, డీసీవో సంజీవరెడ్డి, నర్సంపేట ఏఎంసీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్‌రెడ్డి, గట్టి సారంగపాణి, తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఎంపీడీవో భారతి, డీఆర్వో నాగరాజు, ఏపీఎం కందిక సుధాకర్, చెడిపాక ఉపేందర్, ఎల్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

● దుగ్గొండి: వనమహోత్సవంలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాలలో శని వారం ఇంటింటా మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అరుంధ తి మాట్లాడుతూ ప్రతీ ఇంటికి ఐదు రకాల మొక్కలు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీధర్‌గౌడ్, ఈసీ రాజు, టీఏ సమ్మయ్య, ఏఈ వెంకటేశ్వర్లు, కార్యదర్శులు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

● చెన్నారావుపేట : వన మహోత్సవంలో నాటిన మొక్కలను కాపాడుకోవాలని ఎంపీడీవో గడ్డం దయాకర్ అన్నారు. మండలంలోని లింగగిరి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి, మాట్లాడారు. వన మహోత్సవం కార్యక్రమంను గ్రామ గ్రామాన నిర్వహించాలన్నారు. ప్రతీ ఇంటిలో పండ్లు, పూల మొక్కలను నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

● దుగ్గొండి : వనమహోత్సవంలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో ఇంటింటా మొక్కలు పంపిణీచేశారు. ఎంపీడీవో అరుంధతి మాట్లాడుతూ ప్రతీ ఇంటికి ఐదు రకాల మొక్కలు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీధర్‌గౌడ్, ఈసీ రాజు, టీఏ సమ్మయ్య, ఏఈ వెంకటేశ్వర్లు, కార్యదర్శులు, ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

● పర్వతగిరి : వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో ఇంటింటికీ ఆరు మొక్కల చొప్పున ఎంపీడీవో శంకర్ పంపిణీచేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామస్థులు కేవలం మొక్కలు తీసుకోవడమే గాకుండా, వాటిని నాటి సంరక్షణ బాధ్యతలను చేపట్టాలన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో హెచ్ఎం పాక రమేష్‌బాబు ఆధ్వర్యంలో 40 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాసులు, ఏపీవో సుశీల్‌కుమార్, కార్యదర్శి రఘు, ఫీల్డ్‌అసిస్టెంట్ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసుల దాడులు



ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేసిన నిందితులు, స్వాధీనం చేసుకున్న నాటుసారా

నర్సంపేట టౌన్, జూలై 6 : నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నర్సంపేట మండలం చంద్రయ్యపల్లి, పర్శనాయక్‌తండ, నర్సంపేట, దుగ్గొండి మండలంలోని నారాయణతండ, నెక్కొండ మండలంలోని చెరువుముందుతండ, చిన్నకొర్పోలు, నెక్కొండ గ్రామాల్లోని గుడుంబా స్థావరాలపై రాష్ట్ర టాస్క్‌ఫోర్స్, వరంగల్ ఎన్‌ఫోర్స్‌మెంట్, జిల్లా టాస్క్‌ఫోర్స్ నర్సంపేట ఎక్సైజ్ పోలీసులు సంయుక్తంగా శనివారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 8 కేసులు నమోదు చేసి, ఆరుగురుని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ నరేష్‌రెడ్డి తెలిపారు. వీరి నుండి 20 లీటర్ల నాటుసారా, 3 క్వింటాళ్ల చక్కెర, 10 కిలోల పటిక, 12 కిలోల డ్రైఈస్ట్, ఒక ద్విచక్రవాహనం, 1600 లీటర్ల చక్కెర పానకం స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఈ దాడుల్లో రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ సీఐ బిక్షరెడ్డి, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ నాగయ్య, టాస్క్‌ఫోర్స్ సీఐ రమేష్‌చందర్, ఎస్సైలు శార్వాణి, రజిత పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంగిస్తే చట్టపర చర్యలు

దుగ్గొండి, జూలై 6 : నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై పరమేశ్ వాహన డ్రైవర్లను హెచ్చరించారు. మండలంలోని ప్రైవేట్ పాఠశాలల బస్సులను శనివారం తనిఖీ చేశారు. లైసెన్స్ ఇన్సురెన్స్ అన్ని రకాల పత్రాలను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడుపరాదన్నారు. ప్రైవేట్ పాఠశాలల బస్సు డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలన్నారు. బస్సుల్లో పిల్లలు ప్రయాణం చేయడం వలన రోడ్డు నిబంధనలు పాటించినట్లయితే ప్రమాదాలు జరగవన్నారు. ప్రైవేట్ బస్సులను నెలకోసారి తనిఖీ చేసుకోవాలని సూచించారు.

లక్షలు వెచ్చించి.. లక్షణంగా వదిలేశారు

అలంకార ప్రాయంగా మోడల్ మార్కెట్

నిరుపయోగంగా రేకుల షెడ్లు

నర్సంపేట, జూలై 6 : ప్రభుత్వ పట్టింపులేని తనం, మునిసిపల్ అధికారుల నిర్లక్ష్యంతో కోట్లాది రూపాయల ప్రజాధనం వృథా అవుతోంది. నర్సంపేట పట్టణంలోని అంగడి ఆవరణలో రూ: 2కోట్లతో నిర్మించిన నూతన మోడల్ కూరగాల మార్కెట్ భవనం నిరుపయోగంగా మారింది. 2001 మే 28న మాజీ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లిల దయాకర్‌రావు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. అప్పటి నుంచి మార్కెట్ భవనం వినియోగంలోకి రాలేదు. ఈ భవనం నిర్మించిన అంగడి ఆవరణలోనే కూరగాయల క్రయవిక్రయాలు కొనసాగుతున్నాయి. వర్షాకాలంలో మార్కెట్ భవనంలో అమ్మకాలు జరపకుండా బురదలలోనే డేరాల కిందకూరగాయల అమ్మకాలను కొనసాగిస్తున్న తీరుపై పట్టణ ప్రజలు మండిపడుతున్నారు. భవనంలో వ్యాపారులు కూరగాయల అమ్మకాలు జరిగేలా అధికారులు ప్రయత్నించడంలేదని స్థానికులు వాపోతున్నారు. గతంలో పనిచేసిన కలెక్టర్ మాడల్ మార్కెట్ భవనంలోకి



నిరుపయోగంగా మోడల్ కూరగాయల మార్కెట్ భవనం

కూరగాయల మార్కెట్ తరలించాలని ఆదేశించినా అధికారులు, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంతో మోడల్ కూరగాయల మార్కెట్ భవనం నిరుపయోగంగా మారింది. అలాగే పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో రోడ్లకిరువైపుల తోపుడు బండ్లు, రోడ్లపైన కూర్చొని కొనసాగిస్తున్న చిరు వ్యాపారాలు అన్ని ఒకేచోట అమ్మకాలు జరిపే విధంగా రూ:7.5లక్షలతో రేకుల షెడ్లను మునిసిపల్ అధికారులు నిర్మించారు. అంగడి ఆవరణలో వ్యాపారాలు నడువవన్న ఉద్దేశంతో షెడ్లలో అమ్మ కాలు జరపడానికి చిరువ్యాపారులు ముందుకు రావడంలేదు.



నిరుపయోగంగా రేకుల షెడ్లు



అంగడి ఆవరణలో కూరగాయల అమ్మకాలు

కూరగాయల అమ్మకాలు జరిగేలా చూడాలి

అంగడి ఆవరణలో కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన మోడల్ మార్కెట్ భవనంలో కూరగాయల అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని అధికారులు, ప్రజా ప్రతినిధులను ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వర్షం పడిన సమయంలో అంగడి ఆవరణలో, ఎన్టీఆర్ విగ్రహం వద్ద మార్కెట్‌లో కూరగాయలను కొనగోలు చేయడానికి ఇబ్బందులు పడుతున్నామని వ్యాపారులను ఒప్పించి మార్కెట్ భవనంలో కూరగాయలు అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అంగడి ఆవరణలో కాకుండా ఎన్టీఆర్ విగ్రహం వద్ద రోడ్డు కిరువైపుల కూరగాయల అమ్మకాలు జరపడంతో రోడ్డు ఇరుకుగా మారి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. చిరువ్యాపారుల కోసం నిర్మించిన రేకుల షెడ్‌ను ఉపయోగంలోకి తీసుకురావాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వ కార్యాలయాలను నిర్వహించాలి

మార్కెట్ భవనంలో కూరగాయల అమ్మకాలను కొనసాగించడానికి వ్యాపారులు ముందుకురాని ఎడల శిథిలావస్థకుచేరిన తహసీల్దార్ కార్యాలయం, అద్దె భవనాల్లో కొనసాగుతున్న సబ్ ట్రెజరరీ, సబ్‌రిజిస్ట్రార్, వాణిజ్య పన్నుల కార్యాలయాలలో వేటినైనాతరలిస్తే ప్రభుత్వానికి అద్దెలు చెల్లించడం తప్పుతుందని ప్రజలు అంటున్నారు.

గ్రామాల్లో జగ్జీవన్ రామ్ వర్ధంతి

వర్ధన్నపేట, జూలై 6 : భారత మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని వర్ధన్నపేట అంబేడ్కర్ జంక్షన్‌లో తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, నేషనల్ హ్యూమెన్ రైట్స్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కంజర్ల రవికుమార్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కంజర్ల మహేష్‌యాదవ్,జక్కి శ్రీకాంత్, మల్లెపాక సమ్మయ్య, చంద్రమౌళి, ఆరోగ్యం, జంగం కుమార్, బర్ల బలరాం, దోమల చింటు యాదవ్, నవీన్, కొండేటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

● వర్ధన్నపేట రూరల్ : మండలం లోని ఇల్లంద గ్రామంలో శనివారం ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి



ఇల్లందలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కుమారస్వామి

బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏరుకొడ వేణుగోపాల్, పిట్టల రాజు, జోగుల కుమారస్వామి,కృష్ణమూర్తి, తాండ్ర రాజేందర్, శ్రీకాంత్, పరశురాములు, బాబు పాల్గొన్నారు.

● రాయపర్తి : మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, జగ్జీవన్ రాం విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి రాయపర్తి ఎస్ఐ వడ్డె సందీప్ కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గ్రామ అధ్యక్షుడు కంతుల జంపి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు ఐత మల్లేష్, కంజర్ల ఎల్లయ్య, గబ్బెట బాబు, నర్సింహమూర్తి, రాజు, శంకరయ్య, రవి పాల్గొన్నారు.

● పర్వతగిరి : డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో శనివారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మాదిగ ఐక్యసంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బొట్ల భాస్కర్, ఇస్లావత్ తండా మాజీ సర్పంచ్ రమేష్‌నాయక్, కొయ్యల రవికుమార్, హర్షం యాకయ్య, పరమేశ్వర్, పసుల కుమార్, హర్షం రాజు, శ్రీను, బొట్ల చిన్నవెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జడ్పీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్

వరంగల్ కలెక్టరేట్, జూలై 6 : వరంగల్ జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బాధ్యతలు స్వీకరించారు. జడ్పీ చైర్మన్ల పదవీ కాలం ముగియడంతో అన్ని జిల్లాల పరిషత్‌లకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కలెక్టర్‌ను జిల్లా పరిషత్ పాలకవర్గానికి ప్రత్యేక అధికారిగా నియమించడంతో బాధ్యతలు చేపట్టారు. జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేశారు.



కలెక్టర్ డాక్టర్ సత్య శారదకి పూలమొక్క అందజేస్తున్న జడ్పీ సీఈవో

ఘనంగా శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి

రాయపర్తి, జూలై 6 : భారతీయ జనతా సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలకు శనివారం మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గడ్డం నరేందర్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంచాల సుమన్, జక్కుల సందీప్, హరీష్, సిద్ధు, రాకేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

సీఐ జితేందర్‌రెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

ఆర్ఎస్‌పీ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్

వర్ధన్నపేట, జూలై 6 : దళిత ఎస్సై శ్రీరాముల శ్రీనును వేధించిన అశ్వారావుపేట సీఐ జితేందర్‌రెడ్డిని సస్పెండ్ చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని రివల్యూషనరి సోషలిస్టు పార్టీ (ఆర్ఎస్‌పీ) వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వర్ధన్నపేటలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్టేషన్ ఎస్‌హెచ్‌వో జితేందర్‌రెడ్డి దళిత ఎస్సై శ్రీనును అడుగడుగున వేధిస్తూ వివక్షత ప్రవర్తిస్తున్నాడని ఆరోపించారు. సమావేశంలో ఆర్ఎస్‌పీ నాయకులు దుబ్బర సురేందర్, భానోతు హన్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలేవి?

మామూళ్ల మత్తులో ఉన్నతాధికారులు

గ్రామపంచాయతీ ఖాజానాకు గండి..

కలెక్టర్ స్పందించాలని ఇల్లందు వాసుల వినతి

వర్ధన్నపేట రూరల్, జూలై 6 : మండలంలోని ఇల్లందలో ఏర్పాటవుతున్న లే అవుట్ డెవలప్‌మెంట్‌పై స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలు చేశారని అధికారులే ఒప్పుకున్నా, చర్యలు తీసుకోకపోవడంపై ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇందులో ఉన్నతాధికారుల పాత్ర కూడా ఉందనే అనుమానాలు వస్తున్నాయి. ఉన్నతాధికారులు అండదండలతోనే అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయని, మామూళ్ల మత్తులో అధికారులు పట్టించుకోవడం లేదనే ప్రచారం సాగుతోంది. ఇదే విషయమై ఇటీవల రైతులు ఫిర్యాదు చేసినా స్పందించకపోవడంపై అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. అడిగేవారు లేకపోవడంతో ఇష్టానుసారంగా ప్రహరీ నిర్మిస్తుండడపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఇల్లంద వాసులు కోరుతున్నారు.

డెవలప్ చేయకుండానే బ్రోచర్ల విడుదల..

డీటీసీపీ లే అవుట్ నిబంధనలకు అనుగుణంగా డ్రాఫ్ట్ ఇచ్చిన ప్రకారం వెంచర్ ను డెవలప్‌మెంట్ చేయకుండానే ఎన్నో హంగులతో వెంచర్‌ను తయారుచేసినట్లు బ్రోచర్లను ముద్రించి నిర్వాహకులు విడుదలచేశారు. ఆ బ్రోచర్లనునమ్మిన కొంత మంది వ్యక్తులు ఇప్పటికే కొన్ని ప్లాట్లను కొనుగోలు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. అనుమతులు లేకుండా నిర్మాణాలు, బ్రోచర్‌లో ఉన్న విధంగా లే అవుట్‌ను డెవలప్ చేయకుండా ప్రచారం చేసుకోవడం ఏంటని వినియోగదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

నోటీసులు కూడా ఇవ్వలేదా..?

వెంచర్‌లో అక్రమ నిర్మాణాలు చేస్తున్న విషయంపై నిర్వాహకులకు నోటీసులు ఇచ్చారా? లేదా? అనే విషయంపై స్పష్టత రావడం లేదు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేస్తే వాటిని కూల్చి వేసేందుకు తగిన గడువు ఇస్తారు. ఆలోపు కూల్చకుంటే గ్రామ పంచాయతీ అధికారులే కూల్చాల్సి ఉంటుంది. ఆ దిశగా అధికారులు నిర్ణయాలు తీసుకోలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఖజానాకు లాభం చేకూర్చే విధంగా చేయకుండా ప్రైవేటు వ్యక్తులకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా చేయడం పై కిందిస్థాయి ఉద్యోగులతో పాటు జిల్లాస్థాయి అధికారుల పాత్ర ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ప్లాట్లకు ఏకంగా ఇంటి నంబర్లు..

ఇంటి నిర్మాణం జరగకపోయినా, కేవలం స్థలం చూసే ఇంటి నంబర్లు అధికారులు కేటాయించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇందుకోసం అధికారులకు పెద్దమొత్తంలో మామూళ్లు ముట్టినట్టు స్థానికులు గుసగుసలాడుకుంటున్నారు. వ్యవసాయ పొలాల నడుమ కొన్ని వెంచర్లలో ఇంటి నిర్మాణం చేయని వాటికి అధికారులు నంబర్లను కేటాయించినా, ఇంకా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి

నర్సంపేట, జూలై 6 :పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజ్ రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదలచేయాలని పీడీఎస్‌యూ నాయకుడు కొమ్ముక రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆర్డీవో కార్యాలయ ఉద్యోగికి వినతిపత్రం అందజేశారు. అయన మాట్లాడుతూ స్కాలర్ షిప్స్, ఫీజ్ రీయింబర్స్‌మెంట్ అందక విద్యార్థులు ఇబ్బంది లకు గురవుతున్నారని, వెంటనే వీటిని ప్రభుత్వం విడుదల చేసి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో మహేశ్, ముషరాఫ్, శివ, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

నోట్ పుస్తకాల పంపిణీ

చెన్నారావుపేట, జూలై 6 : మండలంలోని తిమ్మారాయిన్‌పహాడ్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు శనివారం నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. గ్రామంలోని మిత్ర బృందం వారు కలిసి విద్యార్థులు రాసుకోవాడానికి కావల్సిన పుస్తకాలను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదివి బాగా ఎదగలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పూదోట శౌరీలు. టీచర్ రోజా తదితరులు పాల్గొన్నారు.

అరకొర వసతుల మధ్య పశు వైద్యశాలలు

● అద్దె భవనంలో వైద్య సేవలు



తిమ్మంపేటలో శిథిలమైన జీపీ భవనంలో ఉన్న పశువైద్యశాల

దుగ్గొండి, జూలై 6 : పక్కా భవనం లేక అరకొర వసతుల మధ్య శిథిలమైన జీపీ భవనంలో తిమ్మంపేట పశువైద్యశాల కొనసాగుతుండగా, తొగర్రాయిలోని శిథిలమైన పశువైద్యశాల భవనంలో పశువులకు వైద్య సేవలు అందిస్తున్నారు. మండలంలోని తిమ్మంపేట పశువైద్యశాలకు పక్కా భవనం లేని కారణంగా జీపీ కార్యాలయంలో ఇరుకైన గదిలో పశువులకు వైద్య చికిత్సలు చేస్తున్నారు. జీపీ భవనం శిథిలం కావడంతో ఇటీవల జీపీ భవనం మంజూరీ కాగా, పాత భవనం కూల్చివేశారు. పశువైద్యశాలకు జీపీ భవనం సైతంలేని కారణంగా శిథి లమైన జీపీ భవనంలో అరకొర వసతుల మధ్య సంబంధిత పశువైద్య సిబ్బంది పశువులకు ఇబ్బందిపడుతూ చికిత్సలు చేస్తున్నట్లు రైతులు వెల్లడించారు. మండలంలోని తొగర్రాయి పశువైద్యశాల భవనం శిథిలం కావడంతో అరకొర వసతుల మధ్య పశువులకు వైద్య చికిత్సలు చేస్తున్నారు.

తిమ్మంపేటలో ఆరు గ్రామాల పశువులకు చికిత్సలు

మండలంలోని తిమ్మంపేట పశువైద్యశాలకు తిమ్మంపేట, నారాయణతండా, చలపర్తి, రేకంపల్లి, మహ్మదాపురం, మర్రిపల్లి గ్రామాలకు చెందిన పశువులకు వైద్య సేవలు అందిస్తున్నారు. పశువైద్యశాలకు సొంత భవనం లేని కారణంగా ఆయా గ్రామాలకు చెందిన రైతుల పశువులకు శిథిలమైన భవనంలో పశు వైద్యం నిర్వహిస్తున్నారు. మండలంలోని వెంకటాపురంలో ఉన్న ఏకైక పశువు ల ఉపకేంద్రం ఉండగా స్థానిక మూతబడిన పాఠశాల భవనంలో పశువులకు వైద్య చికిత్సలు నిర్వహిస్తున్నారు.

పశువైద్యశాలకు భవనం మంజూరు చేయాలి

నరహరి భాస్కర్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్, తిమ్మంపేట



తిమ్మంపేట గ్రామంలో ఉన్న పశువైద్యశాలలో ఆరు గ్రామాల రైతుల పశు వులకు వైద్య సేవలు అందిస్తున్నారు. సొంత భవనంలేని కారణంగా శిథిలమైన జీపీ భవనంలో పశువులకు చికిత్సలు చేస్తున్నారు. వెంటనే పశు వైద్యశాలకు భవనం మంజూరీ చేసి నిర్మాణం చేపట్టి రైతుల ఇబ్బందులు తీర్చాలి.

పశువైద్యశాల కోసం ప్రతిపాదనలు పంపాం..

రాంమోహన్, పశువైద్యాధికారి, దుగ్గొండి

తిమ్మంపేట గ్రామ పశువైద్యశాల భవన నిర్మాణం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాము. మంజూరీ కాగానే నిర్మాణం చేపడతాము. అదే విధంగా తొగర్రాయి పశువైద్యశాల మరమ్మతులకు ప్రతి పాదనలు పంపించాము. నిధులు మంజూరి కాగానే పనులు చేపడతాము.

సమస్యల వలయంలో సంక్షేమ హాస్టళ్లు

శిథిలావస్థలో వసతి గృహాలు

అధిక హాస్టళ్లు అద్దె భవనాల్లోనే..

నర్సంపేట టౌన్, జూలై 6: పేద విద్యార్థులకు ఉచిత వసతి కల్పించి వారికి ఉజ్వల భవిష్యత్తును అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంక్షేమ వసతి గృహాల్లో ఏళ్ల తరబడి సమస్యలు తిష్టవేశాయి. స్వంత భవనాలు ఉన్న చోట శిథిలావస్థకు చేరుకున్న భవనాలు, స్వంత భవనాలు లేకపోవడంతో అనేక హాస్టళ్లు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. అద్దె భవనాల్లో అరకొర వసతులవల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతూ కాలం వెల్లదీస్తున్నారు. వివరాలిలావున్నాయి. వరంగల్ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లు 60 ఉండగా, ఇందులో నర్సంపేట డివిజన్‌లో 26 బీసీ, ఎస్సీ, ఎస్టీ బాలికలు, బాలుర వసతిగృహాలు, గురుకులాలు, మోడల్ స్కూల్స్ ఉన్నాయి. ఇందులో ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్, ఎస్టీ కళాశాల హాస్టల్, ఎస్సీ, బీసీ, ఎస్టీ బాలికల కళాశాల హాస్టల్, ఎస్సీ బాలుర కళాశాల హాస్టల్, మైనార్టీ గురుకులం, మహేశ్వరంలోని అర్బన్ రెసిడెన్షియల్‌స్కూల్‌కు సొంత భవనాలు లేక అద్దెభవనాల్లో కొనసాగుతున్నాయి. నల్లబెల్లి మండలం మూడుచెక్కలపల్లె ఆశ్రమ కళాశాల హాస్టల్, చెన్నారావుపేట, దుగ్గొండి మండలాలకు చెందిన సంక్షేమ హాస్టళ్లకు స్వం స్వంత భవనాలు లేక నర్సంపేట పట్టణంలో అద్దె భవనాల్లో కొనసాగిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో తిరిగి వసతి గృహాలకు చేరుకుంటున్న విద్యార్థులకు గత కొన్నేళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలే స్వాగతం పలుకుతున్నాయి.



అద్దె భవనంలో బీసీ కళాశాల వసతి గృహం

శిథిలావస్థలో సొంత భవనాలు

కొన్నేళ్ల క్రితం నిర్మించిన కొన్ని ప్రభుత్వ వసతి గృహాలు నేడు శిథిలావస్థకు చేరుకున్నాయి. శిథిలావస్థలోని భవనాలను కూల్చివేసి నూతన భవన నిర్మాణాలు చేపట్టాలని ప్రభుత్వానికి ప్రతిపాదనాలు పంపించినా అవి బుట్టదాఖలే అవుతున్నాయి. పట్టణంలోని ద్వారకపేట రోడ్‌లోని ఎస్సీ బాలికల వసతి గృహం శిథిలావస్థకు చేరుకొని వర్షాకాలం వస్తే విద్యార్థులు గోడలు ఎప్పుడు కూలుతాయోనని భయంతో వణికిపోతారు. మరమ్మత్తు పనులు తూతూ మంత్రంగా చేపడుతున్నారే తప్ప శాశ్వత భవన నిర్మాణం చేపట్టకపోవడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అద్దె భవనాల్లో అరకొర వసతులు

ఒకటి, రెండు మినహా అన్ని వసతి గృహాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. అద్దెభవనాలు కావడంతో విద్యార్థుల సంఖ్యకు సరిపడా మరుగుదొడ్లు, స్నానపు గదులు లేకపోవడం విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అరకొర వసతులతో విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అన్ని వసతి గృహాలకు స్వంత భవనాలు నిర్మించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

మెస్‌చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచాలి



శిథిలావస్థలో నర్సంపేటలోని ఎస్సీ బాలికల వసతి గృహం

పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్‌చార్జీలు పెంచకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. కాస్మోటిక్ చార్జీలను పెంచి విద్యార్థులను ఆదుకోవాలని, వసతి గృహాలకు రెగ్యులర్ వార్డెన్‌లను నియమించాలని కోరుతున్నారు.

పాఠ్యపుస్తకాలందక విద్యార్థుల ఇక్కట్లు

విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు కావస్తున్నా హాస్టళ్లలోని విద్యార్థులకు నేటి వరకు పాఠ్యపుస్తకాలు అందకపోవడంపై విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైన సంక్షేమ హాస్టళ్లపై ప్రభుత్వం దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని, స్వంత భవనాలను నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.